# విద్యార్థి వెలుగు

Volume II-Issue XII

December 2019

# INCARNATION



ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి
ఆయనే రక్షించును గనుక ఆయనకు **యేసు** అను పేరు
పెట్టుదువనెను. మత్తయి 1:21

INSIDE

# క్రీస్తు శరీరధారణ

# ప్రకటించి ప్రభుకై ప్రగతి సాధిద్దాం!

**" ... కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును." యెషయా 7:14.**

జగద్రక్షకుడు, పాపవిమోచకుడు, శాంతి ప్రదాతయైన ప్రభువైన యేసుక్రీస్తు వారి పరిశుద్ధనామమున మీకందరికి క్రిస్మస్ శుభములు!

**" CHRISTMAS CONNECTED THE CREATOR AND CREATION"**

క్రిస్మస్ సృష్టికర్తను, సృష్టిని అనుసంధానం చేసింది. పరలోక నివాసియైన ప్రభువు కన్యక గర్భములో శరీరధారిగా ఈ లోకంలో జన్మించడం ద్వారా, దేవునితో సహవాసాన్ని కోల్పోయిన మానవుని తిరిగి దేవునితో ఆ సహవాసాన్ని సమన్వయపరిచాడు. ఈ గొప్ప క్రిస్మస్ సందేశాన్ని ప్రతి విద్యార్థికి, తోటి ఉద్యోగికి, స్నేహితునికి, పొరుగువానికి తెలియజేయాలి. ఇది ప్రభువు మనకిచ్చిన గొప్ప ఆధిక్యత మరియు బాధ్యత. మన కళ్ళముందు, మనం చూస్తుండగానే, అకారణంగా నశించి పోయే జీవితాలను సమాధానకర్తయైన ప్రభువు వైపు త్రిప్పుదాం.

ప్రస్తుత విద్యాసంవత్సరంలో (2019–'20) 35,950 మంది విద్యార్థులకు సువార్త సత్యాన్ని ప్రకటించవలసి ఉండగా నవంబరు'19 వరకు 4134 మంది అనగా మన లక్ష్యంలో 11.5 శాతం విద్యార్థులకు మాత్రమే సువార్తను ప్రకటించాము. ఇంకా 88.5 శాతం విద్యార్థులకు సువార్త ప్రకటించడం ద్వారా మనం మన లక్ష్యాన్ని చేరుకుంటాము. క్రిస్మస్‌ను అవకాశంగా తీసుకొని ప్రతి చోట క్రిస్మస్ శుభవార్తను ప్రకటిద్దాం.

రెండవ త్రైవార్షిక ఆత్మీయ సదస్సు 2020 (2nd TRICON-2020) కొరకు ఏకమనస్సుతో ప్రార్థిద్దాం. ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడుతూ, విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను, కుటుంబాలను ప్రోత్సహిద్దాం. యేసుక్రీస్తు ప్రభువువారి స్వారూప్యములోనికి ఎదిగే దిశలో పయనిద్దాం.

యు.ఇ.యస్.ఐ ఉద్యమాన్ని మన పూర్వికుల ద్వారా గొప్ప దర్శనంతో, భారంతో ప్రభువు ప్రారంభించి ఈ గొప్ప విద్యార్థి పరిచర్యను మన చేతుల్లో ఉంచారు. సంవత్సరాలు గడిచేకొలది రాశి (Quantity) స్థాయిలో వాసి (Quality) లేదనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యములు మాలో నూతన పరచుమని చేసిన హబక్కూకు ప్రార్థన మన సొంతం కావాలి. పరిచర్యలో నాణ్యతను పెంపొందించడం ప్రతి విద్యార్థి, గ్రాడ్యుయేట్, స్టాఫ్ బాధ్యత. ఈ నేపథ్యంలో మనమందరం ఐక్యతతో, ప్రేమతో, ప్రార్థనలో ఎదగాలి, బలపడాలి, సహవాసాన్ని ప్రోత్సహించి బలపరచాలి. "... నీతిని, భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును, సాత్వికమును, సంపాదించుకొనుటకు ప్రయాసపడుము." (1 తిమోతి 6:11).

**రండి! మనమందరం TRICON '20 లో ప్రభువుకై, ప్రభుపనికై పునరంకితమౌదాం. మీ కొరకై ప్రార్థిస్తూ! ఎదురు చూస్తూ!**

క్రీస్తుకై మీ దాసుడు,

**(ఎ. జస్టిన్ ఆనంద్ రాజ్)**
ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ,
యు.ఇ.యస్.ఐ–టి.యస్

**December 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents

1. క్రీస్తు శరీరధారణలో గల ఔచిత్యం 4
2. క్రిస్మస్‌లోని సువార్త మర్మం 7
3. భవిష్యత్తులేని మెఫీబోషెతు... కానీ! 10
4. స్వప్నం చెప్పిన సత్యం 14
5. క్రిస్మస్ గీతాలు – రక్షకుని ఆగమన సందేశాలు 16
6. స్త్రీ – క్రిస్మస్ నిర్వహణ 22
6. నాయకుడంటే నీలావుండాలి! 26

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465


## V V & LITERATURE ACCOUNT DETAILS


Name – UESI PUBLICATION TRUST
A/C NO – 0624101037187
Bank – Canara Bank
Branch – East Maredpally,Secunderabad
IFSC – CNRB0000624
Kindly inform office or SMS after depositing amount to
Cell – 7386598974/ 8074042465

Note:This account is only for VV & Literature Purchases

**Themes (Jan'20 to June'20)**

January'20 - New challenges – క్రొత్త సవాళ్ళు
February'20 - Exams – పరీక్షలు
March'20 - Woman – స్త్రీ
April'20 - Resurrection – పునరుత్థానం
May'20 - Self Esteem – ఆత్మగౌరవం
June'20 - Peer pressure – తోటివారి ఒత్తిడి






# క్రీస్తు శరీరధారణలో గల ఔచిత్యం

క్రిస్మస్ పండుగగా జరుపుకొనవలెనని విశ్వాసులకు దేవుని వాక్యం ఆజ్ఞాపించలేదు. రోమా 14:5-6 ప్రకారం పండుగ జరుపుకోవాలో, వద్దా అని నిర్ణయించుకొనే స్వాతంత్ర్యము ఇవ్వబడినది కాబట్టి క్రిస్మస్ జరుపుకోవడం తప్పు, ఒప్పు అనేది ప్రశ్నకాదని మనం నమ్ముతాము. ఈ వచనాలను బట్టి క్రిస్మస్ రోజుతో పాటు ఏ రోజయినా ప్రభువు కొరకు ఉపయోగించుకొనవచ్చు. క్రిస్మస్ సంవత్సరము మన ప్రభువును అనేక మందికి పరిచయం చేయుటకు గొప్ప అవకాశం.

మొదటిగా క్రిస్మస్ క్రీస్తు శరీరధారణ (Incarnation)ను గురించిన గొప్ప సత్యాలను గుర్తు చేస్తుంది. అంతేకాకుండా నూతన నిబంధన ముఖ్యాంశమైన క్రీస్తు సువార్తను గుర్తు చేస్తుంది. 1 కొరింథి 11:25, 2 పేతురు 1:12-15, 2 థెస్సలొ 2:5. క్రిస్మస్‌ను క్రీస్తు జన్మమును, ఆయన శరీరధారణలోని మర్మమును గూర్చిన అద్భుతమును జ్ఞాపకము చేసుకొనుటకు జరుపుకొనవలెను. క్రిస్మస్ గొప్ప కృతజ్ఞతో కూడిన ఆరాధన సమయము లూకా 2:11, మత్తయి 1:21, ప్రకటన 17:14. క్రిస్మస్, క్రీస్తు సువార్తను ఇతరులతో పంచుకొనుటకు గొప్ప అవకాశం.

**1. శరీరధారణ అనగా:** శరీరధారణ అనే పదానికి (లాటిన్‌లో ఇన్‌కార్నే, గ్రీకులో ఎన్‌సార్కి) "శరీరంతో" అని అర్థం. త్రియేక దేవునిలో రెండవ వ్యక్తి (సృషింపబడని), వాక్యం దేవునిగా ఉండుట చాలించకుండానే మానవ స్వభావం ధరించి సంపూర్ణ మానవునిగా మారడాన్ని శరీరధారణ అంటారు. యేసుక్రీస్తు అనే వ్యక్తిలో పరిపూర్ణ దైవత్వం, పరిపూర్ణ మానవత్వం ఇమిడి ఉన్నాయి. క్రీస్తు దైవ మానవుడు. నిజమైన దేవుడు నిజమైన మానవుడు (యోహాను 1:14).

శరీరధారణ అనేది పరిశుద్ధుడు, సర్వాధికారి, కుమారుడైన దేవుడు మానవ రూపము, స్వభావము దాల్చి అలా యుగయుగాలు ఉండిపోవడం. ఇది సృష్టిలోనే గొప్ప మహత్కార్యం, మహా అద్భుతం, గొప్ప మర్మము కూడా! శరీరధారణ అనేది కేవలం యేసు క్రీస్తు విషయంలో మాత్రమే కనిపించే ప్రత్యేకమైన అంశం. శరీరధారణ క్రైస్తవ విశ్వాసంలో ఒక ముఖ్యమైన పాత్ర వహిస్తుంది.

శరీరధారణ కార్యంలో సర్వశక్తిమంతుడైన దేవుడు యేసుక్రీస్తులా పూర్తిగా మానవ రూపమును, స్వభావంను ధరించాడు. మన జీవితాన్ని జీవించాడు, మన శోధనలను భరించాడు, మన బాధలను, దు:ఖములను వహించాడు, మన పాపములను తన శరీరములో మోసుకొని సిలువలో మరణించి పాపులమైన మనకు విజయాన్ని ఇచ్చాడు. శరీరధారణ ద్వారా తన్ను తాను ఖాళి చేసుకుని మనుష్యులకు పరిచారకుడుగా జీవించాడు (ఫిలిప్పీ 2:7).

The Lord whom we are to serve, came and served us.

The Lord whom we are to love, came and loved us.

The Lord whom we are to adore, came and adored us..

The Lord whom we are to wait upon, came and waited upon us.

The Lord whom we are to minister to, came and ministered to us.

The Lord whom we are to seek, came and sought us.

**2.'శరీరధారణ' గురించిన సత్యాలు:**

1.యేసు క్రీస్తు ఒకే వ్యక్తి కాని రెండు స్వభావాలు కలిగి ఉన్నాడు. సంపూర్ణ దైవ స్వభావం మరియు సంపూర్ణ మానవ స్వభావం. కాబట్టి దైవ మానవుడుగా పిలువబడ్డాడు.

2.శరీరధారణకు ముందు, తర్వాత యేసు క్రీస్తు ఒకే విధంగా ఉన్నాడు (హెబ్రీ 13:8). శరీరధారణకు ముందు ఒకే దైవ స్వభావం కలిగి ఉన్నాడు. శరీరధారణ తర్వాత మానవ స్వభావం దైవ స్వభావానికి అదనంగా చేరింది, కాని దైవ స్వభావం పోలేదు.

3.దైవ స్వభావం ద్వారా దైవ కుమారుడుగా, త్రిత్వంలో రెండవ వ్యక్తిగా తండ్రితోను, పరిశుద్ధాత్మతోను దైవత్వమును సమానంగా కలిగి ఉన్నాడు (యోహా 10:30-33).

4.మానవ స్వభావం ద్వారా నిజమైన మానవునికి ఉండవలసిన స్వభావం, లక్షణాలు యేసు క్రీస్తు కలిగి ఉండి వాటిని అనుభవపూర్వకంగా సాధన చేసాడు. అలసిపోయాడు, ఆకలికలిగి ఉన్నాడు, బాధను పొందాడు.

5.యేసు రెండు స్వభావాల కలయిక, నిజమైన వ్యక్తిగత కలయిక. మానవునిలో దైవ స్వభావం కలిగి ఉండుట కాదు కాని దైవ స్వభావం, మానవ స్వబావం కలిసి ఒకే వక్తిగా ఉండుట.

6.యేసులో దైవ స్వభావం, మానవ స్వభావం వేరు చేయలేనివి, ఒక దానిలో ఒకటి కలిసి పోనివి, ఎప్పటికి మారనివి.

7.క్రీస్తు యొక్క మానవ స్వభావం ఆయన దైవ స్వభావంగా మారలేదు. ఆయన దైవ స్వభావం మానవ పరిమితులకు (Limitations) ఆటంకముగా మార లేదు.

8.క్రొత్త శరీరధారణ మానవాళి రక్షణకు తప్పనిసరి. దేవుని విమోచన ప్రణాళికలో పాప ప్రక్షాళనకు పరిశుద్ధుని రక్తం చిందించవలసిఉంది (హెబ్రీ 2:17). యేసు శరీరధారిగా దేవునికి దూరమైన మానవుని ఆయన ప్రేమతో ఆయన రక్తంతో దేవునికి సమీపస్తుని చేసాడు.

9.క్రీస్తు శరీరధారణ ఒక మర్మము (ద్వితీయో 29:29)

క్రీ.శ 451లో ఆదిమ సంఘనాయకులు క్రీస్తు శరీరధారణను Council of Chalcedon వద్ద గుర్తించి, నమ్మి సత్యాన్ని భద్రపరిచారు. దైవ మానవ స్వభావాల గురించిన సందేహము లేదు. ప్రతి స్వభావము ఒకే వ్యక్తిలో కలిగి ఒక్కో స్వభావము ప్రత్యేకంగా ఉండటం అర్థం కాకపోయినా దేవునికి సమస్తం సాధ్యం అని నమ్మిక తప్పదు.

గలతీ 4:4-5. అ రెండు వచనాలు శరీరధారణను గురించిన నాలుగు

శుభవార్తలను నిర్ధారిస్తున్నాయి.

a) The time of incarnation is Goodnews

క్రీస్తు శరీరధారణ సర్వశక్తిమంతమైన దేవుని సార్వభౌమాధికారంలో ఆయన ప్రణాళికలో కచ్చితమైన సమయంలో జరిగించాడు. The life of christ is the hinge of history. మానవుని పాప పరిష్కారానికి చివరి క్షణంలో దొరికిన పరిష్కారం కాదు ఆయన శరీరధారణ.

b) The source of incarnation is Goodnews

5వ వచనము. దేవుడు తన కుమారుని పంపెను. యుద్ధమునకు సైన్యమును పంపుచున్నట్లు గ్రీకులో ఈ పదాన్ని ఉపయోగించారు. యేసు ప్రభువే శరీరధారణకు ఆధారం అనేది మనకు శుభవార్త. రక్షకుడు అవసరమైనప్పుడు ఉత్తమమైన, పరిశుద్ధుడైన యేసు క్రీస్తు వారిని దేవుడు మనకు అనుగ్రహించెను.

c) The manner of incarnation is Goodnews

శరీరధారణకు ముందే దేవుని ప్రేమను బయలుపరచుటకు ఉపయోగించిన పద్ధతులను మానవులు అర్థం చేసుకోలేకపోయారు. శరీరధారణ ద్వారా దేవుడు తన ప్రేమను మనం అర్థం చేసుకొనే భాషను, జీవితంను, శరీరధారిగా నిరుపించారు.

d) The purpose of incarnation is Goodnews

క్రీస్తు మీద విశ్వాసం మరియు క్రీస్తు సిలువ కార్యం ద్వారా రక్షణ కలుగును. కాబట్టి శరీరధారణ తప్పనిసరి. క్రీస్తు శరీరధారణ ఒక్కటే రక్షణ కలుగజేయలేదు కలువరి సిలువ

బలియాగము కూడా అవసరం. శరీరధారణ యొక్క ఉద్దేశం సిలువ మీద సంపూర్ణ ప్రాయశ్చిత బలి కావడం కొరకే.

**3.క్రీస్తు శరీరధారణకు కారణాలు:**

సత్యదేవుడు నిజమైన కారణాలు లేకుండ ఎప్పుడూ ఏ పని చేయడు కాబట్టి యేసు శరీరధారునిగా వచ్చుటకు కారణాలను పరిశీలించుదాం!

**1.అదృశ్యుడైన దేవుని బయలు పరచుటకు:** మానవుడు పాపము చేయుట ద్వారా దేవుని చూసే భాగ్యమును పోగొట్టుకున్నాడు. అవిధేయత, తిరుగుబాటు ద్వారా సమీపింపరాని తేజస్సులో ఉండే దేవుని మహిమను చూసే ధన్యతను కోల్పోయాము. పరిమితమైన మానవుడు అపరిమితమైన దేవుని చేరుట అసాధ్యము కాబట్టి యేసే శరీరధారునిగా మన మధ్య నివసించుట ద్వారా, క్రీస్తు ద్వారా దేవుని చూచుటకు మనకు అనుగ్రహింపబడినది (యోహాను 1:18, 14:9). దేవుడు తన్ను తాను బయలు పరచుకుంటే తప్ప మానవుడు దేవుని చూడలేడు.

**2.మానవుని దేవునితో సమాధానపరచుటకు:** అశాంతి, అసమాధానంలో మానవునికి క్రీస్తు శరీరధారణ ద్వారా సమాధానం కలిగింది (2కొరింథీ 5:19, హెబ్రీ 2:17, 1 తిమోతి 2:5-6).

**3.విశ్వాసులకు మాదిరిని ఇచ్చుటకు:** భూమి మీద యేసు జీవితము ఒక మంచి నమూనా. విశ్వాసి ఏలాగు జీవించాలో జీవించి పవిత్రంగా జీవించడం సాధ్యమే అని నిరూపించాడు. మాదిరి ఉంచి వెళ్ళాడు. 1 పేతురు 2:21.

**4.విశ్వాసికి ప్రధాన యాజకుని ఇచ్చుటకు:** యేసు క్రీస్తు మనకు దేవునికి మధ్యవర్తిగా నిలచి దేవునికి సమీపస్తులుగా చేసాడు. హెబ్రీ 2:17.

**5.సాతానుని, వాని క్రియలను నాశనం చేయుటకు:** క్రీస్తు శరీరధారణ, సిలువ బలియాగము ద్వారా సాతాను తలను చితక ద్రొక్కి మనకు విజయము ఇచ్చాడు. హెబ్రీ 2:14, 1 యోహాను 3:18.

**6.విరిగిన హృదయాలను బాగుచేయుటకు:** క్రీస్తు పొందిన గాయముల ద్వారా మనకు స్వస్థత కలిగింది. విరిగినలిగిన హృదాయాన్ని ఆయన అలక్ష్యం చేయక బాగుచేయుటకు ఆయన సమర్థుడు. లూకా 4:18.

**7.సమృద్ధియైన జీవం ఇచ్చుటకు:** దేవునిలో ఫలించుటకు, సమృద్ధియైన జీవం కలిగి ఉండుటకు యేసు క్రీస్తు శరీరధారిగా వచ్చాడు. యోహాను 3:36, 10:10.

ప్రియ చదువరీ!

మనలను మార్చుటకు దేవునితో నిలబెట్టుటకు, సర్వమహిమను వదిలిన త్యాగ సహితమైన ప్రేమ మనకు గొప్ప నిరీక్షణను, ధైర్యమును, ఆయన కొరకు పౌరుషంగా, పరిశుద్ధంగా, పట్టుదలతో జీవించాలనే ఆశను పుట్టించుట లేదా?

అట్టి ప్రేమను ఇతరులకు తెలియజేయుటకు నీ ప్రయత్నం నీవు చేయలేవా?

రండి కలసి ప్రార్థిదాం!

కలసి పనిచేద్దాం!

విద్యార్థుల జీవితాలు ప్రభువు కొరకు గెలుద్దాం!

అట్టి కృపను దేవుడు మనకు దయ చేయును గాక!

ఆమెన్!

**– సహో. యస్. రక్షణ్,** కొత్తగూడెం.


## యు.ఇ.యస్.ఐ - టి.యస్
## క్యాలెండర్ 2020

**ఆకర్షణీయమైన 2020 సం॥ క్యాలెండర్‌లు మరియు డైరీలు మన రాష్ట్ర కార్యాలయంలో డిసెంబర్ మూడవ వారాంతానికి సిద్ధంగా ఉంటాయి. ఇంకా 'విజేత' సువార్త కరపత్రికలు, యు.ఇ.యస్.ఐ పరిచయ పత్రాలు అందుబాటులో ఉంచబడినవి. కావలసినవారు వెంటనే ఆర్డరు చేయండి. మీ జిల్లా / రీజినల్ కోఆర్డినేటర్లు / స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ సహో.కె.జాన్ భూషణం (9491595765) ను సంప్రదించండి.**

**– సహో.నాని బాబు,**
లిటరేచర్ సెక్రటరీ, యు.ఇ.యస్.ఐ – టి.యస్.
సెల్ నం. – 8125407336.





# క్రిస్మస్‌లోని సువార్త మర్మం



- వాక్యానుసారం

ప్రస్తుతం దేశమంతా ప్రియాంక అత్యాచారం, హత్య గురించి ఆలోచిస్తుంది. ఆ నలుగురు యువకులు చేసిన అత్యంత కౄరమైన చర్య దేశం యావత్తు చర్చనియాంశమైంది. మనిషి సాటి మనిషిపై అంత అమానుషంగా ప్రవర్తించేంతగా కఠినమై పోయాడు.

ఆ భయంకర స్థితిని బైబిల్ "పాపం"గా అభివర్ణిస్తుంది. ఈ పాపనైజాన్ని బట్టి మనిషి సాటి మనుష్యులతో సంబంధం కోల్పోయాడు. సృష్టిలో చివరకు దేవునితో సహవాస సంబంధం తెగిపోయింది. పాపంతో మనిషి పతనమై పోతున్నాడు.

**క్రిస్మస్ ఆవశ్యకత:** పతనమై దేవునికి విరోధముగా నశించుచున్న మానవాళిని వెదకి రక్షించుటకు క్రీస్తు ప్రభువు ఈ లోకానికి అరుదెంచాడు.

ఆయన జన్మించక మునుపు యోసేపుతో దూత చెప్పిన మాటలను ఈ సందర్భములో జ్ఞాపకం చేసుకోవాలి."ఆమె ఒక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."మానవాళిని అనగా తన ప్రజలను వారి పాపములనుండి రక్షించుటకు ఆయన రావాలి. ఆయన రాకపోతే మానవాళి మనుగడ అసాధ్యం. 'తన ప్రజలను' అనే మాటను ఆలోచిస్తే ఆయన గొప్ప సృష్టికర్తగా తన ప్రజలు నశించడం ఆయనకు ముమ్మాటికి ఇష్టం లేదు.గనుక మనలను రక్షించుటకు ఆయన భూలోకములో శరీరధారిగా కన్యక గర్భములో జన్మించాడు.

ఆయన పాపులమైన మనలను పరిశుద్ధులుగా మార్చుటకే ఈ లోకానికి వచ్చాడు. ఆయన బలహీనులను బలమైనవారుగా, దేవునికి శత్రువులమైన మనలను మిత్రులుగా చేసుకొనుటకు ఈ భూమిపై అడుగిడినాడు. మనం కూడా త్యాగపూరితమైన దేవుని ప్రేమను ఇతరుల పట్ల కలిగి ఉండాలని క్రిస్మస్ సందేశం మనకు స్పష్టంగా తెలుపుతుంది.

**క్రిస్మస్ ప్రాముఖ్యత:** ప్రతి ఒక్కరికి క్రిస్మస్ గూర్చి తెలియాలి. క్రిస్మస్‌ను బట్టి ప్రతి మనిషి దేవుని దృష్టిలో విలువైన వ్యక్తి అని తేటతెల్లమవుతుంది. దేవుడే సాక్షాత్తు నశించిన మానవుని రక్షించుటకు ఈ లోకమునకు వచ్చెనను (లూకా 19:10) ఈ వాక్యాన్ని బట్టి మనిషి అంటే దేవునికి ఎంతో ప్రేమ గౌరవం అని గ్రహించగలము. రెండవదిగా మానవాళికి క్రిస్మస్ లేకపోతే లేక క్రీస్తు జన్మించకపోతే దేవుని గూర్చిన అవగాహన ఉండేది కాదు.

ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను (యోహాను 1:18). క్రిస్మస్ లేకపోతే సర్వమానవాళి అంధకారంలోనే ఉండిపోయేది. "నిజమైన వెలుగు ఉండెను. అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది (యోహాను 1:10).ఆ వెలుగైన యేసుక్రీస్తును విశ్వసించినప్పుడు మనలో ఉన్న

చీకటి అంతమవుతుంది. ఈ విషయాన్ని మానవుడు గ్రహించినప్పుడు ఘోరమైన విషాదాలనుండి విడుదల పొందుతారు. నేరాలు, ఘోరాలు, చీకటి చర్యల నుండి విమోచన కలుగుతుంది.మనం రోజూ చదివే విషాదవార్తలకు కారణమైన వ్యక్తులకు క్రిస్మస్ అందున్న దేవుని ప్రేమ సందేశం తెలియకపోవడం అత్యంత విషాదకరం. మనం క్రిస్మస్ సందేశాన్ని వీలైనంత తర్వగా, వీలైనంత మందికి అందించాలి.

**క్రిస్మస్-లేఖనాల నెరవేర్పు:** ప్రాముఖ్యంగా ఐదు ప్రవచనాలు క్రిస్మస్ రోజున నెరవేరాయని బైబిల్ పండితులు వివరిస్తారు.

1. మత్తయి 1:18-25 “ ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును” యోసేపును ధైర్యపరుస్తూ దేవదూత చెప్పిన మాట యెషయా 7:14లో ప్రవచింపబడింది. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టును.

2. బెత్లెహేములో జన్మించునని మికా 5:2 లోని ప్రవచనం మత్తయి 2:1-12 లో నేరవేర్చబడింది.

3. ఆయన ఐగుప్తులో నుండి నా కుమారుని పిలిచితిని హోషేయ 11:1 లోని ప్రవచనం మత్తయి 2:16-18లో నెరవేర్చబడింది.

4.యిర్మియా 31:15 లోని ప్రవచనం బెత్లెహేములో హేరోదు వధించిన పిల్లల సంఘటనలో నెరవేరింది.

5. ఆయన నజరేతులో నివాసమును గూర్చి మత్తయి 2:19-23; లూకా 2:51లో నెరవేర్చబడెను.

**మనజీవితంలో:**

ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడైయున్నాడు. ఆయన ఇమ్మానుయేలు - మనతో సదాకాలము ఉండును. ఆయన మనమధ్య నివసించుటకు ఈ లోకమున జన్మించాడు. ఆయన మనలో ఉండుటకు ఇష్టపడెను. అంతేకాదు ఆయన ఆరోహణమైనప్పుడు ఇచ్చిన వాగ్దానం మనం మరవకూడదు. “ ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను” (మత్తయి 28:20).

దేవుడు ఎల్లప్పుడూ మనలను తన స్వకీయులుగా, స్వంత ప్రజలుగా చూస్తాడు అని మనం మరువకూడదు. అయితే మనిషి తన పాపస్వభావాన్ని బట్టి దేవుని అపరిచితుడుగానూ, అన్యాయస్తుడుగానూ, పరిమితమైనవాడుగానూ, పరాయివాడుగానూ చూస్తాడు.

టైటానిక్‌లోని ప్రయాణికురాలు అమీక్లామర్ గురించి మనం తెలుసుకోవాలి. ఆమె ఛత్తీస్‌గడ్‌లో ఒక పాఠశాలను స్థాపించి మన దేశానికి మిషనరీ సేవనిమిత్తం వచ్చింది. తమ స్వదేశానికి వెళ్ళే సమయంలో తాను ప్రయాణిస్తున్న ఓడ అనివార్యకారణాల వలన ఆగిపోవడంతో అదే మార్గంలో వెళ్తున్న టైటానిక్‌లో తన ప్రయాణాన్ని కొనసాగించింది. కాని టైటానిక్ ప్రమాదంలో చిక్కుకుంది. అట్లాంటిక్‌లో మునిగిపోసాగింది. తాను ఉన్నత శ్రేణిలో ప్రయాణిస్తున్నందున సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడే అవకాశం ఉంది. లైఫ్ బోట్‌లో తనకివ్వబడిన సీటును చంటిబిడ్డతో జాలిగా చూస్తున్న మహిళకిచ్చి తాను టైటానిక్‌తో సముద్రం అడుగు భాగానికి చేరిపోయింది... ప్రాణాలు కోల్పోయింది. తల్లిబిడ్డలను బ్రతికించడానికి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టింది. ఇది దేవుని ప్రేమ. క్రీస్తు ప్రభువు మనపై చూపిన ప్రేమ.

క్రిస్మస్ దినాలలో ఈ ప్రేమను మన జీవితాలలో అనుభవించాలి... అనుభవించగలగాలి. మర్మమైన సువార్త సత్యాన్ని లోకంలో ధైర్యంగా తెలుపుటకు వాక్శక్తి కోసం ప్రార్థన చేయాలి.

**- సహో.దాసరి.రాజేష్,**
స్టాఫ్, వరంగల్.

# భవిష్యత్తులేని మెఫీబోషెతు... కానీ!

మేత లేని స్థలంగా గుర్తింపున్న లోదెబారు గ్రామం ...యోర్దాను నదికి తూర్పుగా ఉన్న ఎత్తయిన ప్రాంతమయిన గిలాదులో ఒక కుగ్రామం అది. దావీదు సైనికులు వస్తున్నారు. ఎందుకో... ఏమో! ప్రజలు భయంతో ఇళ్ళలోకి వెళ్ళి తలుపులు మూసుకుంటున్నారు. కొంతమంది కిటికీల్లోంచి తొంగి చూస్తున్నారు. మాకీరు... ఓ కంఠం ప్రతిధ్వనించింది. అమ్మీయేలు కుమారుడు మాకీరు ఎక్కడ? నెమ్మదిగా తలుపుతీసుకుంటూ మాకీరు బయటకు వచ్చాడు. మాకీరు అంటే నువ్వేనా? కఠినంగా ఉంది కంఠం. ఔను! నేనే. నెమ్మదిగా జవాబిచ్చాడు మాకీరు. ఇంట్లో ఎవరున్నారు? తలుపుతోసుకుంటూ లోనికి వెళ్ళాడు సైనికుడు. ఇల్లంతా కలయచూసాడు. ఓ మూల కుంటి కాళ్ళ వాడొకడు ఒదిగి కూర్చొని ఉన్నాడు. వీడెవడు? జవాబు కోసం ఆత్రంగా చూస్తూ అడిగాడు. వీడి పేరు మెఫీబోషెతు, సౌలు కుమారుడైన యోనాతాను కుమారుడు, కుంటివాడు.

మెఫీబోషెతు... ఈ పేరుకు అర్థం నాశనకరమైన అవమానము. ఇతనికి మెరీబ్బయలు అనే మారు పేరు కూడా ఉంది. ఇతడు యోనాతాను కుమారుడు. క్రీపూ 1010లో ఫిలిష్తీయులకు ఇశ్రాయేలీయులకు జరిగిన యుద్ధంలో సౌలు, సౌలు కుమారుడగు యెనాతాను మరణించారు. అప్పటికి మెఫీబోషెతుకు ఐదు సంవత్సరాల వయస్సు. సంరక్షిస్తున్న దాది వానిని ఎత్తుకొని ప్రాణం కాపాడడం కోసం పారిపోసాగింది. చేతిలోని బిడ్డ జారి పడిపోగా రెండు కాళు ్ళ కుంటి కాళ్ళయిపోయాయి. బ్రతికాడు కానీ ప్రతిరోజు ఎందుకు బ్రతికానా అని ప్రశ్నించుకొనే జీవితం మిగిలింది. సౌలుకు అత్యంత సన్నిహితుడైన మాకీరు గృహంలో తలదాచుకొనే పరిస్థితి ఏర్పడింది. రాజకుమారుడు అజ్ఞాత జీవితం జీవిస్తూ పేదవానిగా గడపవలసిన పరిస్థితి ఏర్పడింది.

దావీదు, యోనాతాను ప్రాణస్నేహితులు. ఒక రోజు యోనాతాను స్నేహితుడైన దావీదు దగ్గర తన సంతతి వారి పట్ల దయచూపేటట్లు వాగ్దానం తీసుకున్నాడు. స్నేహితుడు మరణించినా అతనికిచ్చిన వాగ్దానాన్ని మాత్రం దావీదు మరచిపోలేదు (1 సమూ 20:11-23).



ఒక రోజు దావీదు సహాయం చేయాడానికి సౌలు కుటుంబంలో ఎవరైనా మిగిలి ఉన్నారా అని విచారించడం మొదలుపెట్టాడు. సీబా దగ్గర కావలసిన సమాచారం దొరుకుతుందని తెలిసింది. సౌలు కుటుంబానికి నమ్మకమైన సేవకుడు సీబా. వెంటనే దావీదు సీబాకు రమ్మని కబురు పంపాడు. సీబా రాజు గారి పిలుపుకు ఆయన ఎదుట నిలిచాడు. యెహోవా నాకు దయ చూపినట్లు నేను సహాయం చేయడానికి సౌలు కుటుంబంలో ఎవరైన మిగిలి ఉన్నారా అని సీబాను ప్రశ్నించగా సీబా... సౌలు కుమారుడైన యోనాతానుకు కుంటి కాళ్ళు గల కుమారుడున్నాడు. వాడు లోదెబారు అను కుగ్రామంలో మాకీరు ఇంటిలో తలదాచుకుంటున్నాడని వివరించాడు. దావీదు లోదెబారుకు సైనికులను పంపి మెఫీబోషెతును రప్పించాడు.

లోదెబారు ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. రేపోమాపో దావీదు చేతిలో కుంటివాడి ప్రాణం గాలిలో కలిసిపోతుంది. శత్రుశేషంలో ఉన్న మెఫీబోషెతు కుంటివాడైనా దావీదు విడిచిపెట్టడు. మెఫీబోషెతు కూడా పరిపరి విధాలుగా అలోచిస్తున్నాడు. రాజు గారికి తన తండ్రి స్నేహితుడైనా... సౌలు పెట్టిన హింస... వెంటాడిన వైరం నిద్రలో కూడా మర్చిపోడు. కుంటి కాళ్ళతో బ్రతుకీడుస్తున్న నన్ను చూచి జాలి కాదు సరికదా మరణాన్ని తప్పించుకున్నానన్న కోపంతో నన్ను చిత్రహింసకు గురిచేస్తాడేమో!

మెఫీబోషెతూ..! దావీదు ముందు సాష్టాంగ పడి తన మరణ వార్త వినడానికి సిద్ధంగా ఉన్న మెఫీబోషెతుకు ప్రేమ, ఆప్యాయతలతో నిండిన పిలుపు వినిపించింది. భయపడుతూ, వణుకుతూ... నీ దాసుడను అని అప్రయత్నంగా పలికాడు. భయపడవద్దు... నీ తండ్రి యోనాతానును బట్టి నీకు నేను సహాయం చేస్తాను, నీ పితురుడైన సౌలు భూమిని నీకు తిరిగి ఇప్పిస్తాను. నాతో కలసి నా భోజనపు బల్లవద్ద సదాకాలం భోజనం చేస్తావు. మెఫీబోషెతు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. రెండు చేతులు

జోడించి రాజుగారికి నమస్కరించాడు. కల కన్నట్లుంది తనకు. మరణశాసనం సన్మానోత్సవంగా మారిపోయింది. గగుర్పాటుతో... చచ్చిన కుక్క పట్ల ఇంతదయ చూపడమా! నమ్మలేకపోయాడు.

రాజుగారు ఉత్తర్వులు ఒకదాని వెంట ఒకటి జారీ చేస్తున్నారు. సౌలుకు చెందిన ఆస్తి అంతా మెఫీబోషెతుపరమై పోయింది. సీబా, సీబా కుమారులు అతని దాసులు మెఫీబోషెతుకు దాసులయ్యారు. ప్రతిదినం రాజుగారి భోజనం బల్లపై భోజనం సిద్ధపరుస్తున్నారు. యెరూషలేము పట్టణంలో రాజ సౌధంలో మెఫీబోషెతు నివాసం చేస్తున్నాడు. లోదెబారులోని కుంటి కాళ్ళవాడు రాజ నగరులో రాజకుమారులలో ఒకడైనట్టుగా అతని జీవితం మారిపోయింది.

నీ, నా జీవితం కూడ అంతేకదూ! అజ్ఞాత జీవితాన్ని జీవిస్తున్న నీ నా హృదయంలోనికి ప్రభువు యొక్క అగమనంతో విప్లవాత్మకమైన మార్పును పొందాము. పరిశుద్ధాత్మ దేవుడు వాక్యం ద్వారా పాపం ఒప్పింప చేసినప్పుడు పాపనైజాన్ని గ్రహించి పాపాన్ని ఒప్పుకొని, విడిచి పెట్టి నీతిమంతులుగా తీర్చబడి ఆయన కుటుంబంలో సభ్యులమయ్యాము. కుంటి బ్రతుకు, కుమారుని సిలువ బలియాగంతో రక్షణ పొంది ఆయన రాజ్య వారసత్వాన్ని స్వతంత్రించుకొంది. సదాకాలము ఆయనతో నివసించే భాగ్యాన్ని పొందింది.

**– సహో. విజయ్ ప్రసాద్,**

సికింద్రాబాద్.

# ఆదిలాబాద్ కోసం...




Map of Adilabad District




– సహో. రఘుపతి,

స్టాఫ్ కో–ఆర్డినేటర్, ఆదిలాబాద్.

**సమాచారం:** కళాశాల సంఖ్య : 37

విదార్థులు : 20,000

వసతి గృహాలు : యస్.సి, బి.సి, యస్.టి ప్రభుత్వ బాలుర వసతి గృహాలు, యస్.టి బాలికల వసతి గృహము.

ఇయు విద్యార్థులు : 7 బాయ్స్

గ్రాడ్యుయేట్స్ : 5 కుటుంబాలు, సింగిల్ గ్రాడ్యుయేట్ మరియు స్టాఫ్ కో–అర్డినేటర్

**స్తుతించండి:** 1. క్రమంగా జరుగుతున్న ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి.

2. అర్థవంతంగా జరుగుచున్న బిలీవర్స్ బైబిల్ స్టడీస్‌ను బట్టి.

3. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేర్చబడిన విద్యార్థుల నిమిత్తం.

**ప్రార్థించండి:** 1. విద్యార్థుల మధ్య పరిచర్య ప్రారంభించునట్లు.

2. డిసెంబరు నెలలో జరుగుచున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు.

3. విద్యార్థి పరిచర్య బలపరచబడి కొనసాగునట్లు.

4. సువార్తకు వ్యతిరేకమైన చర్యలలో దేవుని కాపుదల కొరకు.

5. విద్యార్థులు వారి చదువులలో రాణించుటకు.

6. గ్రాడ్యుయేట్లు వారి ఉద్యోగంలో, పరిచర్యలో, కుటుంబంలో దేవుని మహిమపరచుటకు.

# Testimony



నా పేరు సుధాకర్, కొత్తపల్లి గ్రామం, కరీంనగర్ జిల్లా. మాది క్రైస్తవ కుటుంబం అయినప్పటికి నేను సరిగా చర్చికి వెళ్ళేవాడిని కాదు. మద్యపానం చేస్తూ గ్రామాలలో జరిగే వివాహాలకు డ్యాన్స్ షో చేసేవాడిని. ఒక డ్యాన్స్ మరియు మిమిక్రి ఆర్టిస్ట్‌గా ఫిల్మ్ ఇండస్ట్రీకి వెళ్ళాలని కోరిక ఉండేది. మా ఇంట్లో మా అమ్మ ప్రతిరోజు 6 గంటలకు లేచి గట్టిగా మా కుటుంబం గురించి, మా భవిష్యత్తు గురించి ప్రార్థన చేసేది. ఆ మాటలు ప్రతిరోజు నేను వినేవాడిని.

ఒక ఆదివారం నాడు అనగా 13-08-2006 న నేను చర్చికి వెళ్ళినప్పుడు దేవుడు లూకా 16:19-31 ద్వారా నా పాపజీవితం గురించి మాట్లాడాడు. ఆ రోజు హృదయపూర్వకంగా నా పాపములను ఒప్పుకొని క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. 2008లో నేను గజ్వేల్‌లో డిప్లోమా చేస్తుండగా నాకు యు.ఇ.యస్.ఐ పరిచర్య పరిచయం అయింది. ఆ సంవత్సరంలో ప్రతి ఇ.యు క్యాంప్‌కు హాజరు అయి ప్రభువు శిష్యునిగా నా కాలేజిలో ప్రభువు పని చేయడం ప్రారంభించాను. 2009లో ట్రైకాన్-హైదరాబాద్‌లో హాజరు అయ్యాను. ఆ కాన్ఫరెన్స్‌లో ఫైనల్ మెసేజ్‌లో దేవుని పరిచర్యకు (ఫుల్ టైమ్/పార్ట్ టైమ్) సమయం ఇస్తావా, ఎంత సమయం ఇస్తావు? అనే మాటలు నా హృదయాన్ని ఆలోచింపచేసాయి. నేను దేవుని పరిచర్యకు ఎక్కువ సమయం ఇస్తానని తీర్మానం చేసుకొన్నాను కాని హాస్టల్‌కు వెళ్ళిన తరువాత నా హృదయంలో మొదటిసారిగా దేవుని పరిచర్యకు ఫుల్‌టైమ్ గురించి ఆలోచన చాలా రోజులు నన్ను వెంటాడుతూ వచ్చింది. హృదయంలో చాలా భయం వేసింది. ఇలా ఎందుకు ఆలోచన వస్తుంది అని ప్రతిరోజు ప్రార్థించాను. ఒక రోజు సాయంత్రం ఈ విషయంగూర్చి ఒంటరిగా ప్రార్థిస్తూ బైబిల్ చదివాను. దేవుడు యాకోబు 3:1-3 ద్వారా ప్రస్తుతం నేను విద్యార్థిగా ఉన్నాను కాబట్టి చదువు అయ్యే వరకు ఎక్కువ సమయం పరిచర్యకు ఇస్తూ కొనసాగాలని తీర్మానం చేసుకున్నాను.

2010-2013 వరకు బి.టెక్ కరీంనగర్‌లో చేస్తూ జిల్లాలో విద్యార్థిగా అనేక బాధ్యతల్లో ప్రభువు పరిచర్య చేయుటకు దేవుడు సహాయం చేసాడు. 2014లో యం.టెక్ నిమిత్తం మెదక్ జిల్లా పఠాన్‌చెరు వెళ్ళాను. 2015లో జిల్లాలోని సింగిల్ గ్రాడ్యుయేట్స్‌తో మెదక్ పయనీరింగ్ సెల్‌ను జిల్లా పరిచర్య నిమిత్తం డిస్ట్రిక్ట్ కమిటి మరియు స్టాఫ్ ప్రారంభించడం, ఆ టీముకు ఇన్‌చార్జిగా అందరు కలసి నన్ను నిర్ణయించడం, తద్వారా పరిచర్యలో ఎక్కువ సమయం ఇవ్వడానికి దేవుడు అవకాశం ఇచ్చాడు. స్టాఫ్ మరియు సింగిల్ గ్రాడ్యుయేట్స్‌తో కలసి మెదక్ జిల్లా 46 మండలాలను తిరుగుతూ దాదాపు 400 కళాశాలల్లో అడుగుపెట్టి ప్రార్థించినప్పుడు దేవుని యొక్క సహాయాన్ని మరియు పరిచర్య అభివృద్ధిని చూడగలిగాము.

రెండు సంవత్సరాలు ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తూ మెదక్ జిల్లాలో పయనీరింగ్ స్థలాలకు వెళ్ళి పరిచర్య చేస్తున్నప్పుడు ఎంతో సంతోషం వేసేది. ఇలా ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రార్థించే సమయాలలో చాలా సార్లు సంపూర్ణ సేవ విషయంలో దేవుడు హృదయంలో మాట్లాడుతుండేవాడు కాని నేను చాలాసార్లు సంపూర్ణ సేవకు వెళ్ళకూడదని తలంచేవాడిని. అనుకోకుండా కొన్ని వ్యక్తిగత పరిస్థితులను బట్టి ఉద్యోగమునకు రాజీనామా చేసి కొన్ని రోజులు ఇంటివద్ద ఉండి ఎక్కువగా ప్రార్థనలో గడిపాను. నా జీవితం పట్ల మీ ఉద్దేశం స్పష్టంగా వాక్యం ద్వారా తెలియజేయండి అని ప్రార్థించాను. ఆ సమయంలోనే కొన్ని రోజులు సిద్దిపేటకు గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా పనిచేయమని డిస్ట్రిక్ట్ కమీటి వారు కోరారు. అలా డిసెంబరు 3, 2018 నుండి సిద్ధిపేట గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా పరిచర్య చేస్తూ, నేను గ్రాడ్యుయేట్‌గా విద్యార్థి పరిచర్య చేయడం లేదా పూర్తికాల పరిచర్య చేయడం విషయంలో దేవుని చిత్తం కొరకు వ్యక్తిగతంగా ప్రార్థిస్తూ ఉండేవాడిని. అలా సిద్ధిపేటలో పరిచర్య చేస్తున్న సమయంలో దేవుని యొక్క హస్తం పరిచర్య పట్ల చూడగలిగాను. చాలా తక్కువ సమయంలోనే కొంతమంది గ్రాడ్యుయేట్స్‌తో కాంటాక్ట్ కావడం వలన ఇ.జి.యఫ్ ప్రారంభించడం, మరియు విద్యార్థి బైబిల్ స్టడీ పున:ప్రారంభించడం, ఈ-క్యాంప్ ఏర్పాటు చేయడానికి దేవుడు చూపిన కృపను బట్టి నాలో సమాధానం, సంతోషం చూడగలిగాను.

అప్పటికి 6 నెలల కాలం అయిపోయింది. నాలో తెలియని అలజడి మొదలైయింది. ప్రభువా! నా జీవితం పట్ల మీ ఉద్దేశాన్ని స్పష్టంగా తెలియజేయండి అని ప్రార్థిస్తున్నప్పుడు ఒకరోజు క్వైట్‌టైమ్‌లో 1కొరింథీ 1:17 "క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను" అనే వాక్యం ద్వారా నన్ను పూర్తికాల పరిచర్యకు పిలుస్తున్నాడని గ్రహించాను. అదేరోజు ఆదివారం చర్చిలో కూడ "దేవుని పిలుపు" అనే అంశంపై పౌలు యొక్క జీవితం ద్వారా మాట్లాడడాన్ని బట్టి నన్ను పూర్తికాల సేవకు పిలుస్తున్నాడని నిశ్చయించుకొన్నాను. అయినప్పటికి నాలో ఒక భయం వెంటాడుతూ వచ్చింది. నేను అర్హుడనేనా? నేను నమ్మకంగా పరిచర్య చేయగలనా! అనే ఆలోచన వెంటాడుతూ వచ్చింది. ఒకరోజు దేవుడు యెషయా 41:10 "నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను" అనే వాక్యం ద్వారా దేవుడు నా పిలుపును నాలో బలపరిచాడు, స్థిరపరిచాడు.

సిద్ధిపేటలో సంవత్సరం పాటు గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా పని చేయుటకు నన్ను ప్రోత్సాహపరచిన దేవుడు, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ మరియు నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను. నేను ప్రభువు యొక్క పరిచర్యలో ఒక మంచి పాత్రగా ఉండాలని ఆశిస్తున్నాను.

**- సహో. డి. సుధాకర్,**

గ్రాడ్యుయేట్ హెల్పర్, సిద్ధిపేట.




# స్వప్నం చెప్పిన సత్యం

డిసెంబర్ నెల కావడంతో ఉదయం 8 గం॥లకు సమయమైన కూడా యూనివర్సిటీ క్యాంపస్ అంతా మంచుదుప్పటి కప్పుకున్నట్లు ఉంది. దగ్గరకొస్తే కాని ఒక మనిషి ఇంకో మనిషికి కనిపించడం లేదు. రోడ్ల పైన లైట్లు ఇంకా వెలుగుతూనే ఉన్నాయి. బాయ్స్ హాస్టల్ సి-బ్లాక్‌లోని తన రూంలో కిరణ్ లేవలేదు. ఇయు క్రిస్మస్‌ల కోసం ప్లానులు, ప్రాక్టీసులు, ప్రార్థనలు, కమిటి మీటింగులు... ఒక స్థలము తరువాత ఇంకో చోట అలా జరుగుతూనే ఉండడము, క్వయిర్ గ్రూప్‌లోనూ కమిటిలోనూ తనకంటూ ఓ గుర్తింపు ఉండడము వల్లనూ బాగా అలసి పోయాడేమో! మెలుకవ లేకుండా నిద్రపోతున్నాడు. తన రూంమేట్ రడీఅయ్యి బ్రేక్‌ఫాస్ట్‌కు వెళ్ళాడు. అతడుతిరిగిగొచ్చి కాలేజికి కూడ వెళ్ళిపోయాడు.

ఎవరో తలుపు కోడుతున్నారు. గట్టిగానే కోడుతున్నారు. కిరణ్‌కి ఆ చప్పుడు ఎక్కడో దూరం నుండి లీలగా వినిపిస్తుంది నిద్రలో. ఏదో బుక్ మరచిపోయి రూంకు తిరిగి వచ్చిన కిరణ్ రూంమేట్ బయట నిలబడి తలుపుకొడుతున్న వ్యక్తిని చూసి ఎవరికోసం వచ్చాడో వివరాలు కనుక్కొని సీదాపోయి కిరణ్‌ను లేపినాడు నీ కోసం ఎవరో వచ్చారంటూ. బలవంతంగా కళ్ళు తెరవడానికి ఆపసోపాలు పడుతూ లేచి కూర్చొని వచ్చిన వ్యక్తిని ఎగాదిగా చూసిండు. చూడగానే ఆశ్చర్యం... ఎవరితను అనే ఆలోచనతో కుర్చీని చూపిస్తూ పక్కసరిచేసి బాత్‌రూంలోకి దూరిండు కిరణ్. ఫ్రెషప్ అయ్యివచ్చి వివరాలు అడుగుతూ ఆరాలు తీసిండు.

నా పేరు గిల్ కాస్పర్. నేను ఒక రిసెర్చ్ వర్క్ కోసం ఈ ప్రాంతానికి వచ్చాను. కెనడాలో నేను చదువుతున్నప్పుడు నాకు కొంత ఇ.యుతో పరిచయం అయ్యింది. అక్కడ పనిచేస్తూన్న ఇ.జి.ఎఫ్ గ్రాడ్యుయేట్స్ వల్ల గ్యాదరింగ్స్‌కు కూడా హాజరుఅయ్యేవాడిని. నక్షత్రాన్ని చూసి రక్షకుని వెదుకుతూ వెళ్ళిన తూర్పుదేశపు జ్ఞానులలో ఒకరైన కాస్పర్ అనే జ్ఞాని మా తాతగారు అంటే మా ఫోర్‌ఫాదర్. నేను ఆయన వంశానికి చెందినవాడ్ని. ఆయన రాసిన గ్రంథాలు చదివాను. ఆయన రాసిన తన స్వీయ చరిత్రను చదివాను. ఆ స్వీయ చరిత్రలో యేసు క్రీస్తును చూసిన తరువాత మా తాతగారు పొందిన అనుభూతిని, అత్యానందాన్ని నేను అర్థము చేసుకొన్నాను.

ఈ క్రమంలో నేను కూడ ఆ రక్షకుని నా స్వంత రక్షకునిగా ఆహ్వానించాను. మా తాతగారు పొందిన అత్యానంద అనుభూతిని ప్రతిరోజు ఫీలవుతున్నాను. మా తాతగారు రాసిన గ్రంథాలపై రీసెర్చ్ చేస్తున్నాను. కాస్పర్ అనే వ్యక్తి ఇండియా నుండి వచ్చాడని కొంతమంది నమ్మకం. అదెంత వరకు నిజమో తెలుసుకోవడానికి మరియు క్రిస్మస్ ఇక్కడా ఎలా సెలబ్రేట్ చేసుకొంటారో చూద్దామనే కుతూహలముతో వచ్చాను. కెనడాలోని గ్రాడ్యుయేట్స్ నా గురించి ఇక్కడి గ్రాడ్యుయేట్స్‌తో మాట్లాడారు. చివరకు నీ అడ్రస్ నాకు దొరికింది. ఇంకా తెలుగులో ఎలా మాట్లాడుతున్నానని అనుకుంటున్నావా? అది నేర్చుకోవడం నాకేమంతా కష్టం కాలేదు అన్నాడు గ్రిల్. చరిత్రకెక్కిన గొప్ప జ్ఞాని వంశములో పుట్టిన నీవు కూడ గొప్ప జ్ఞానివే సుమా? అని గ్రిల్ వైపు చూస్తూ తన మనస్సులో అనుకున్నాడు కిరణ్.

ప్రొద్దు గ్రుంకినాక ఆరు గంటలకు కిరణ్, కాస్పర్ కలసి సికింద్రాబాద్ పోయారు. అక్కడ ప్రసిద్ధి పొందిన చర్చిని చూపిస్తూ ఇక్కడికి వెళ్దాం అన్నాడు కాస్పర్. సరేనంటూ తలూపి తీసికెళ్ళిండు కిరణ్. అక్కడ వాతావరణం హంగామ హంగామాగా ఉంది. అక్కడ యూత్ క్రిస్మస్ జరుగుతుందని తెలుసుకుని, ఏం జరుగుతుందో చూడాలంటూ ఆత్రుతతో కూసున్నాడు కాస్పర్. ప్రోగాం ఇంకా స్టార్ట్ అవలేదు గాని క్వయిర్ ప్రాక్టీస్ ఒక ప్రక్కన, స్కిట్ కోసం అరేంజ్‌మెంట్స్ ఒక ప్రక్కన, వెలుగులు చిందుతున్న క్రిస్మస్ ట్రీ, కాంతిలీనుతున్న నక్షత్రం అన్నీ కలిసి పండుగ వాతావరణాన్ని తెచ్చినాయి. ఎటుచూసిన 'యూత్' ఖరిదైన డ్రస్సులు ... ఎంతో మోడ్రన్... మరెంతో స్టయిల్. ఒక్కరు తెలుగులో మాట్లాడడంలేదు. హిందీకి ఇంగ్లీషును జోడిస్తూ మరేదో కొత్త భాషను మాట్లాడుతున్నారు. ఎట్టకేలకు చాలా ఆర్భాటంగా ప్రోగ్రాం స్టార్ట్ అవడంతో ఎక్కడనుంచో పెద్ద పొట్టతో క్రిస్మస్ తాత వచ్చి కాస్పర్‌ను కలిసి చేతినిండ చాక్లెట్లు ఇచ్చి వెళ్ళాడు.

క్వయిర్ వాళ్ళు ముందుకొచ్చి పాటలు పాడిండ్రు. వాళ్ళు చేతయనైనంత ఎగురుతు, దుంకుతూ డ్యాన్స్ కూడ చేసింద్రు. పాటలో ఉన్న అర్థము ... మాధుర్యం కంటే వీళ్ళ పెర్ఫార్మెన్స్ మస్తుగుంది అనుకున్నాడో ఏమో తను తెచుకొన్న బుక్‌లో రాయబట్టిండు కాస్పర్. అచ్చు సినిమా వాళ్ళ లెక్క డ్రస్సులేసుకొని జుట్టు విరబోసుకుని అమ్మాయిలు చేసిన కొరియోగ్రఫీ ఎబ్బెట్టు అనిపించింది కిరణ్‌కు. క్రీస్తు రాని క్రిస్మస్‌గా తెగఫీలయ్యిండు పాపం. కాస్పరేమో తల కూడ ఎత్తకుండా రాయబట్టిండు.

సరే! బై రేపు నేను వెళ్ళి చర్చికి తీసుకుళ్తా నిన్ను అంటూ ఆదారం పూట కాస్పర్‌ను తీసుకుపోయిండు చర్చికి. సిటీ అంతా కేకులు–కేకలు, డిన్నర్లు–డ్యాన్సులు, డెకరేషన్లు–ప్రిపరేషన్లతో బిజిగా క్రిస్మస్ జరుపుకుంటూ వుంటే ఈడమాత్రం యేసు మమ్మల్ని రక్షించాడు. ఈయన పుట్టుకతో మాకేమి పనంటూ జరిగిందా ఆరాధన. క్రిస్మస్ తాలుకూ సంబరం కాస్పర్ కళ్ళ కిట్టా అనలేదేమో మళ్ళీ ఎదో రాయబట్టిండు.కాస్పర్ ఊహించినట్టూ, ఆశించినట్టూ ఏమి జరుగలేదనుకుంటా ఏదో అసంతృప్తి కనబడింది కాస్పర్ మొగంలో కిరణ్‌కు.

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ఆ జోన్ ఇ.యు క్రిస్మస్ రానే వచ్చింది. చాలా త్వరగా వెళ్ళి ఏర్పాట్లు చూడాలంటూ కాస్పర్‌ను లేవదీసిండు కిరణ్. అక్కడ ఏర్పాట్లు బాగానే ఉన్నాయి. స్టేజి కూడా చాలా అందంగానూ, సింపుల్‌గాను ఉంది. స్టూడెంట్స్ ఒకొక్కరే వస్తున్నారు. ఇ.యు స్టూడెంట్స్ వారిని ప్రేమతో ఆహ్వానించడం మంచిగనిపించింది కిరణ్‌కు. సింగింగ్, స్కిట్, కొరియోగ్రఫీ అన్ని మంచిగున్నాయి. ఇంత మంచిగ చేసింగ్రు మనోళ్ళు, ఇవ్వనా మనోడికి నచ్చుతాయో లేదో అంటూ కాస్పర్‌ను చూసిండు కిరణ్. ఆమొగంలో విసుమంత ఫీలింగ్స్ అవపడ్లా. క్రిస్మస్ సందేశాన్ని ఓ గ్రాడ్యుయేట్ అన్న చక్కగా అందించాడు.

కేక్ కటింగ్ ప్రోగ్రాం అయిపోవడంతో కేక్ డిస్ట్రిబ్యూషన్ 'షురూ' చేసిగ్రు. ఇ.యు స్టూడెంట్స్ బిజీగా ఉంటూ కూడ కిరణ్ మధ్య మధ్యలా కాస్పర్‌ను సూడ్డం మాన్లేదు. దాదాపు అందరూ వెళ్ళిపోయగ్రు. మిగత వారితో కుర్చీలు సర్దుతూ కాస్పర్ వైపు చూసిండు కిరణ్. దూరంగా రిలీఫ్‌గా... ఒంటరిగా కూర్చొని తలవెనక్కి వాల్చి కళ్ళు మూసుకొని ప్రార్థన చేస్తుండో... ఏమో పెదాలు కదులుతున్నాయి. మళ్ళీ బుక్ తీసుకిని రాయబట్టిండు.

అసలు ఆ బుక్‌లో రోజు ఏమి రాస్తుండో దేని గురించి ఇంతగాన రాయబట్టిండో అర్థం గాక తలగోక్కుండు కిరణ్, ఇంతకూ ఆ బుక్‌లో ఏమి రాస్తుండో తెల్సుకుంటే పోలా అనుకున్నాడు. నెక్స్‌ట్‌డే కాస్పర్ స్నానానికెళ్ళిండో ఏమో (కిరణ్ లేచేలోపు) క్వయిట్ టైం చేసుకొని ఎల్లినట్లు సమజయింది కిరణ్‌కు. టేబుల్ మీదన్న 'ఆ బుక్‌ను' సూడగానే చదవాలనే కోరిక పుట్టింది. మనస్సు వద్దని సెప్తున్నా తప్పని ఎరుకైనా పోయి బుక్ తీసుకొని ఆగమాగంగా చదవబోయిండు.

నిన్న జరిగిన ఇ.యు క్రిస్మస్ గురించిన పేజి అది.

" క్రీస్తును ఇతరులకు పరిచయం చేయాలి

ఈ సువార్తను విద్యార్థులకు చాటి చెప్పాలి"

వారిని ఆయన శిష్యులుగా చేయాలి అనే ఆరాటం ఆలోచన తప్ప వ్యక్తిగతంగా క్రిస్మస్ ఆనందాన్ని ఎంత పోందుతున్నారు? ఆనాడు క్రీస్తును దర్శివచిన జ్ఞానులు వ్యక్తిగత తృష్ణతో యేసుని వెదికారు. ఆయనను కనుగొని అత్యానంద భరితులయ్యారు. తమకున్న విలువైన వాటిని సమర్పించి ఆరాధించారు. తనను కూడా చాల దగ్గరగా గమనించిండో ఏమో? ఈ మాటలు రాసిండు అనుకున్నాడు కిరణ్.

యేసును విద్యార్థి లోకానికి పరిచయం చేయాలి అనే ఆరాటంలో వ్యక్తిగత తృష్ణను మిస్సవుతున్నారు. అత్యానందానికి అందనంత దూరంలో ఉంటున్నారు అని ఇంగ్లీషులో ఎంత అందంగా పొందికగా రాశాడు కాస్పర్. అది మొదట తనకోసమే రాసినట్లు ఫీలయ్యాడు కిరణ్.

ప్రస్తుత దినాల్లో జరుగుతున్న క్రిస్మస్ ఈవినింగ్స్‌ల్లోనూ, ప్రి–క్రిస్మస్‌లోనూ తనేమి మిస్సవుతున్నాడో గుర్తించగల్గాడు. ఆ ఆనంద తాళూకు ఛాయలు తనలో లేదంటూ ఒప్పుకుండు. బుక్ మూసేసి టేబుల్ మీద పెట్టబోతుంటే భుజం మీద ఎవరో చేయ్యేసినట్లయింది. తిరిగి చూస్తే ఇంకేముంది కాస్పర్. ఒకింత భయం తప్పుచేనాన్న భావన కల్గింది. అది గమనించాడేమో మనోడు... పర్లేదు అని భరోసా ఇచ్చినట్లయింది. అప్పటికే తన వస్తువులు నీటుగా సర్దుకుండు. ఈ బుక్‌ను కూడ ఒక బ్యాగ్‌లో సర్ది రెండు గంటల్లో నేను వెళ్ళాసిన ఫ్లయిట్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వస్తుందని చెప్పడంతో కిరణ్‌కు ఏడుపోచ్చినంత పనయ్యింది. కాస్పర్‌తో గడిపిన దినాలు, వెళ్లిన స్థలాలు, అతని దినచర్య అన్ని యాదికొచ్చి మనస్సులో బాధపుట్టుకొచ్చింది.

ప్లీజ్ ఎళ్ళకే. ఇంకా కొన్ని రోజులుండమని ప్రాధేయపడ్డంతో కాస్పర్ ఎంతో ప్రేమగా ఆప్యాయంగా కిరణ్‌న్ని హగ్ చేసుకొండు. కిరణ్‌కు ఏడుపాగలా... ఏడుస్తుండు... ఏడుస్తుండు... మస్తుఏడుస్తుండు. కిరణ్ రూంమేట్ వచ్చి అరే! కిరణ్ లేవరా! పొద్దుననంగ పండినావు. ఏం పీడకల వచ్చిందిరే ఇంతలా మొత్తుకుంటున్నావ్ అంటూ లేపడంతో ఇంత వరకు జరిగింది కలా... లేక కలలా మిగిలిపోయిన వాస్తవమా అనుకుంటూ లేచి కళ్ళు తుడుచుకుంటూ కాస్పర్ తాలుకు ఏవైనా వస్తువులేమైనా ఉన్నాయేమో అని వెతకబట్టిండు రూంలా.

**– సహోదరి. శ్యామలా కృపారావు,**

## ఆదరణ

సహో.రాయ్ మరియు సహోదరి.ఆషా (అగ్రికల్చర్ యూనివర్శిటి జోన్ గ్రాడ్యుయేట్ కుటుంబం) గార్ల పాప ధన్య , తేది:6-12-2019 న ప్రభువు సన్నిధి చేరినది. కావున పరిశుద్ధాత్మ దేవుని ఆదరణ నిమిత్తం ప్రార్థించండి.

# క్రిస్మస్ గీతాలు - రక్షకుని ఆగమన సందేశాలు

**"అంతట ఆ గొఱ్ఱెల కాపరులు తమతో చెప్పబడినట్టుగా తాము విన్నవాటిని కన్నవాటినన్నిటిని గూర్చి దేవుని మహిమ పరచుచు స్తోత్రముచేయుచు తిరిగి వెళ్ళిరి." లూకా 2:20**

'క్రిస్మస్ కేరల్స్' అనగానే కొన్ని పాటలు మన మదిలో స్ఫురిస్తాయి. వాటిని విన్నా, పాడినా క్రిస్మస్ ఆనందం మన హృదిని నింపుతుంది. అలనాటి ఆ పాటల స్థానంలో ఎన్నో క్రొత్త పాటలు ఈనాటి సంఘాలలో ఆలపిస్తున్నా ఆ పాటలకు ఉన్న విశిష్టత మాత్రం తగ్గలేదు.

**హాయి లోకమా ప్రభువు వచ్చెన్** (Joy to the world):

ఈ ప్రఖ్యాతిగాంచిన క్రిస్మస్ గీతాన్ని ఐజక్ వాట్స్ 1719లో రచించాడు. కీర్తనలు 96:11-12, 98వ కీర్తన, ఆదికాండము 3:17-18 వచనాల ఆధారంగా ఈ గీతాన్ని రాసాడు. దావీదు రాసిన కీర్తనలు, క్రీస్తు జీవితం మరియు ఆరాధనను నూతననిబంధన భాగానికి అన్వయిస్తూ ఆయన ఒక సంకలనాన్ని ప్రచురించాడు. ఈ పాట మొదటి మరియు రెండవ చరణాలలో పరలోకాన్ని మరియు భూలోకాన్ని ఏలే రాజుగా క్రీస్తును వివరించాడు. మూడు, నాలుగు చరణాలలో పాపము మీద విజయము పొందిన క్రీస్తు ఇచ్చే ఆశీర్వాదాలను, ఈ లోకజనముపై క్రీస్తు అధికారాన్ని తెలియజేస్తుంది. ఈ లోక ప్రజలందరూ వారికి కలిగిన రక్షణను పండుగగా జరుపుకోవాలనే పిలుపును ఇస్తుంది.

1. హాయి లోకమా! ప్రభు వచ్చెన్ – అంగీకరించుమీ
   పాపాత్ములెల్ల రేసునున్ – కీర్తించి పాడుడి
2. హాయ్ రక్షకుండు ఏలును – సాతాను రాజ్యమున్
   నశింపచేసి మాయేసే – జయంబు నొందును
3. పాప దు:ఖంబు లెల్లను – నివృత్తి జేయును
   రక్షణ సుఖ క్షేమముల్ – సదా వ్యాపించును
4. సునీతి సత్య కృపలన్ – రాజ్యంబు నేలును
   భూజనులార మ్రొక్కుడీ – స్తోత్రార్హుడాయనే

తెలుగు అనువాదము: జేకబ్ చేంబర్లేన్

**ఐజక్ వాట్స్:** ఐజక్ వాట్స్ ఇంగ్లండ్ దేశానికి క్రైస్తవ పరిచారకుడు, పాటల రచయిత, వేదాంతి మరియు తార్కికుడు. అతడు 750 కి పైగా కీర్తనలను రచించాడు. అతనిని 'ఇంగ్లీష్ కీర్తనలకు గాడ్ ఫాదర్' అని అభివర్ణిస్తారు. అతడు రచించిన అనేక పాటలు వివిధ భాషలలోనికి తర్జుమా చేయబడ్డాయి. వాట్స్ 1674 వ సంవత్సరంలో ఇంగ్లాడ్‌లోని సౌత్‌ఆంప్టన్‌లో ఒక భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించాడు. అతడు కింగ్ ఎడ్వర్డ్ VI పాఠశాలలో లాటిన్, గ్రీక్ మరియు హీబ్రూ బాషలను అభ్యసించాడు. అతడు తన చిన్నతనం నుండే కవితలు రాయడం ప్రారంభించాడు. అతడు అనారోగ్యముతో బాధపడుచున్నప్పటికీ అనేక మంది బోధకులను తర్ఫీదు చేయటంలో సహాయపడేవాడు. సర్.థామస్ అబ్నే అనే వ్యక్తి గృహంలో ప్రైవేట్ ట్యూటర్‌గా పనిచేసాడు. అతడు 1748లో తాను మరణించే వరకు అక్కడనే జీవించాడు. అతని కీర్తనలు, వ్యాసాలు 18వ శతాబ్దపు మతోద్ధారణ నాయకులకు ఎంతో ప్రేరణను ఇచ్చాయి. అతడు రాసిన కీర్తనలలో మహాత్ముడైన నా ప్రభు (When I survey the wondrous cross), హాయి లోకమా (Joy to the world), ఇనాళ్ళు మాకు సాయమై (O God our help in ages past) మున్నగు పాటలు ఎంతో ప్రజాదరణ పొందాయి.

**దూత పాట పాడుడి** (Hark the herald angels sing)

క్రైస్తవ లోకానికి సుపరిచితమైన ఈ పాటను 1739లో ఛార్లెస్ వెస్లీ రచించాడు. ఆయన రాసిన పాటకు అతని సహచరుడు జార్జ్ విట్‌ఫీల్డ్ కొన్ని మార్పులు చేశాడు. 1840లో జాన్ గూటెన్‌బర్గ్ కనుగొన్న ప్రింటింగ్ ప్రెస్‌లో జరిగిన ఉ త్సవంలో దీనిని మొదటిసారిగా వినిపించారు. ఈ పాటకు ఇంగ్లీష కళాకారుడు విలియం. హెచ్.క్యుమింగ్స్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట లూకా 2:14 వచనం ఆధారంగా వ్రాయబడింది. ఆంగ్లికన్ సంఘానికి సంబంధించిన నాలుగు ప్రసిద్ధ పాటలలో ఇది కూడ ఒకటి. అనేక సంవత్సరాలుగా క్రిస్మస్ కేరల్స్‌లో ఒకటిగా దీనిని ఆలపిస్తున్నారు.

దూత పాట పాడుడి – రక్షకున్ స్తుతించుడి
ఆ ప్రభుండు పుట్టెను – బెత్లెహేము నందున
భూజనంబు కెల్లను – సౌఖ్య సంభ్రామాయేను
ఆకసంబునందున – మ్రోగుపాట చాటుడి

1. ఊర్ధ్వ లోకమందున – గొల్వగాను శుద్ధులు
   అంత్య కాలమందున – కన్యగర్భమందున

బుట్టినట్టి రక్షకా – ఓ ఇమ్మానుయేల్ ప్రభో
ఓ నరావతారుడా – నిన్ను నెన్న శక్యమా

2. రావే నీతి సూర్యుడా – రావే దేవ పుత్రుడా
నీదు రాక వల్లను – లోక సౌఖ్యమాయెను
భునివాసులందరు – మృత్యు భీతి గెల్తురు
నిన్ను నమ్మువారికి – ఆత్మ శుద్ధి కల్గును

తెలుగు అనువాదము: జే.ఈ. ఫాడ్ ఫీల్డ్

**చార్లెస్ వెస్లీ:** చార్లెస్ వెస్లీ ఇంగ్లండ్ దేశానికి చెందిన మెథడిస్ట్ ఉద్యమ నాయకుడు జాన్ వెస్లీ కి సహోదరుడు. వీరిరువురు కలిసి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో 'హోలీ క్లబ్' అను గుంపును స్థాపించి విద్యార్థి దశ నుండి సువార్తను ప్రకటించేవారు. ఆ తరువాత వీరి గుంపులోనికి జార్జి విట్‌ఫీల్డ్ కూడా చేరాడు. వీరంతా అమెరికా దేశానికి సువార్త ప్రకటన నిమిత్తం వెళ్ళారు. ఇతడు శారా గ్వేన్‌ను 1749లో వివాహం చేసుకున్నాడు. ఇతడు తన రక్షణానుభవం పొందిన తరువాత సామాన్య ప్రజలు సువార్త సులభంగా అర్థం చేసుకోవాలని ఆశించేవాడు. పరిశుద్ధాత్మ సిద్ధాంతాన్ని ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నాడు. అది అతని జీవితాన్ని ఎంతో ప్రభావితం చేసింది. అతని పాటలలో పరిశుద్ధాత్మ ప్రేరణను గ్రహించగలుగుతాము. చార్లెస్ 6,000 కు పైగా పాటలు రచించాడు. వాటిలో దూత పాట పాడుడి (Hark the herald angles sing), యేసు ఆత్మ ప్రియుడా (Jesus, Lover of mysoul) అనేక భాషలలోనికి తర్జుమా చేయబడి ఎంతో ప్రాచుర్యం పొందాయి.

**శుద్ధ రాత్రి సద్దణంగ** (Silent Night)

ఆస్ట్రియా దేశంలోని ఒక చిన్న పట్టణంలో ఉండే జోసెఫ్ మోర్ ఈ పాటను 1818లో రచించగా ఫ్రాన్స్ క్సేవర్ గ్రూటర్ సంగీతాన్ని సమకూర్చాడు. UNESCO 2011లో ఈ పాటను Intangible Culture Heritage గా ప్రకటించారు. అనేక కళాకారులు ఈ పాటకు బాణీలు సమకూర్చి పాడారు. అనేక సినిమాలు, టెలివిజన్ చానెల్స్ ఈ పాటను ప్రసారం చేసాయి.

1. శుద్ధరాత్రి! సద్దణంగ నందఱు నిద్రపోవ
శుద్ధ దంపతుల్ మేల్కొనగా బరిశుద్ధుడౌ బాలకుడా!
దివ్య నిద్ర పొమ్మా దివ్య నిద్ర పొమ్మా

2. శుద్ధరాత్రి! సద్దణంగ దూతల హల్లెలూయ
గొల్లవాండ్రకు దెలిపెను ఎందు కిట్టులు పాడెదరు?
క్రీస్తు జన్మించెను క్రీస్తు జన్మించెను

3. శుద్ధరాత్రి! సద్దణంగ దేవుని కొమరుడ!
నీ ముఖంబున బ్రేమ లొల్కు నేడు రక్షణ మాకు వచ్చె
నీవు పుట్టుటచే నీవు పుట్టుటచే


**జోసెఫ్ మోర్:**

'శుద్ధరాత్రి' పాట రచయిత జోసెఫ్ మోర్ ఆస్ట్రియా దేశానికి చెందిన ప్రీస్ట్. అతడు సాల్జ్ బర్గ్ నందు డిసెంబర్ 11, 1792 లో జన్మించాడు. జోసెఫ్ మోర్ తన తల్లి గర్భములో ఉన్నప్పుడు సైనికుడు అయిన అతని తండ్రి తను పుట్టకమునుపే కుటుంబాన్ని విడిచి వెళ్ళిపోయాడు. తరువాత అతని తల్లి కుట్టుపని చేసి డబ్బు సంపాదించేది. మోర్ ఎంతో పేదరికంలో, తండ్రి లేని పిల్లవాడిగా సమాజము చేసే అవహేళనతో తన బాల్యాన్ని గడిపాడు. అదృష్టవశాత్తు చర్చిలో జోహాన్ హీమ్లె అనే వారి క్వయిర్ మాస్టర్ అతనిని తండ్రి వలె ఆదరించాడు. అతడు మోర్ నందలి సంగీత తృష్ణను గమనించి అతనికి సంగీతంలో శిక్షణను ఇచ్చాడు. మోర్ ఆధ్యాత్మిక జీవితాన్ని ఎంచుకొన్నాడు. 1815లో అతడు సెమినరీ నుండి ఆర్డెయిన్ చేయబడి తన తాతగారు నివసించే తమ స్వంత గ్రామంలోనే పరిచర్యను ఆరంభించాడు. ఆ తరువాత అనారోగ్య కారణాలచే సాల్జ్ బర్గ్‌కు తిరిగి వచ్చాడు. 1818లో క్రిస్మస్ ఈవ్ సందర్భంగా ఈ పాటను రాసాడు. అతడు 1847 వరకు ఆల్ప్స్ పర్వతాలలో వుండే వాగ్రేయిన్ అనే గ్రామంలో పనిచేశాడు. అక్కడ సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేసాడు. అక్కడ ఒక స్కూలు నిర్మాణాన్ని చేపట్టాడు. అతడు పేదలకు మరియు అవసరంలో వుండే వారికి స్థానిక ఫార్మ్ హౌజ్‌లలో ఆశ్రయం కల్పిస్తూ వారికి కావలసిన సహాయాన్ని చేస్తూ అన్ని విధాలా ఆదుకొనేవాడు. ఈనాటికి అక్కడి ప్రజలు అతనిని ఒక సంఘ సంస్కర్తగా జ్ఞాపకం చేసుకొంటారు. డిసెంబర్ 4, 1848లో ఊపిరితిత్తుల వ్యాధితో జోసెఫ్ మోర్ మరణించాడు. తరువాత అతని పాట ప్రతులు మొదట జర్మనీ మరియు రష్యా దేశాలకు చేరాయి. ప్రస్తుతం ఈ పాట ప్రపంచ వ్యాప్తంగా 'క్రిస్మస్ కేరల్' గా ప్రసిద్ధిగాంచింది. రక్షకుని ఆగమన సందేశ సువార్తతో సకల లోకస్థులను తమ సాహిత్యంతో స్పర్శించిన ఈ సాహిత్యకారులు మరియు గీత రచయితలు చిరస్మరణీయులు. క్రిస్మస్ కాలంలో క్రొత్త గీతాలు, మోడరన్ సంగీతాలతో మాత్రమే కాకుండా సువార్తతో సూటిగా హృదయాలను తాకుతూ జీవితంలో పరివర్తనను పురికొల్పే ఈ క్రిస్మస్ గీతాలను కూడా ఆలపిద్దాం, అందరికి వినిపిద్దాం.

– సహోదరి. **రూత్ వినయ్,**
రంగారెడ్డి జిల్లా.

# Book Review

## Library / – లైబ్రరీ




పుస్తకం పేరు:యూదుల యుద్ధాలు – యెరూషలేం విధ్వంసం

గ్రంధకర్త : ఫ్లేవియస్ యోసీఫస్ (క్రీ.శ 1వ శతాబ్దంలో ఉన్న యూదా చరిత్రకారుడు

అనువాదం : కుంచకర్ర శ్యామసుందరరావు

పేజీలు : 428

పబ్లిషర్స్ : యూరే – షాలేం పబ్లిషర్స్

ప్రతులకు : యు.ఇ.యస్.ఐ – టి.యస్, రాష్ట్ర కార్యాలయం, సికింద్రాబాద్.

యోసీఫస్ మొదటి శతాబ్దానికి చెందిన యూదా చరిత్రకారుడు, యాజకుడు, సాహిత్యవేత్త, యుద్ధవీరుడు. ప్రాచీన హీబ్రూ, గ్రీకు భాషలలో పండితుడు. అప్పటి సమాజాన్ని పరిశీలించి, పరిశోధించి పలు గ్రంథాలను రాసాడు. ఇతడు నీరో, వెస్పేషియన్, టైటస్,డొమీషయన్ చక్రవర్తుల కాలంలో జీవించాడు. యోసీఫస్ గ్రీకు భాషలో రచించిన అమ్యూల గ్రంథాలను ఇంగ్లీషు భాషలోకి అనువదించారు. కాని తెలుగులోనికి తర్జుమా చేయబడిన మొదటి పుస్తకం ఇది. ఎంతో సుళువైన బాషతో చరిత్రను కళ్ళకు గట్టినట్లు వివరించిన ఈ గ్రంథాన్ని అనువదించుటలో సహో.శ్యామసుందరరావు చేసిన కృషి ఎనలేనిది.

క్రీ.శ 37–100 మధ్య కాలంలో జీవించిన యోసీఫస్ ప్రతిమను రోమ్ నగరంలో చూడగలము. యూదులు అతనిని తిరుగుబాటుదారునిగా గుర్తించి, దేశద్రోహిగా పరిగణించి అతనిని తిరస్కరించారు. అతడు రోమ్ నగరంలో ఉంటూ తన మాతృ దేశమైన యూదా సంప్రదాయాలను, యూదుల చరిత్రను, యూదుల సంస్కృతి గురించి రాసాడు. యోసీఫస్ రచనలను యూదులు భద్రపరచలేదు. క్రైస్తవ సంఘం రోమ్ నగరంలో అతని గ్రంథాలను అక్కడి లైబ్రరీలో ఉంచి అనేక భాషలలోనికి అనువదించారు. తన గ్రంథాలలో యోసీఫస్ యేసు క్రీస్తును గూర్చి ఇచ్చిన సాక్ష్యం ఆయనను ఎంతో ప్రసిద్ది చేసింది. అంతేకాకుండా గ్రీకు, రోమా, సిరియా, అష్షూరు, ఫినీషియ, ఈజిప్టు, ఇతియోపియా, బాబిలోనియా, అరేబియా, ఇండియా దేశాల గురించి వారి చరిత్ర సంస్కృతులను గూర్చి తన ప్రసిద్ధ చరిత్ర గ్రంథంలో యోసీఫస్ రచించాడు.

'యూదుల యుద్ధాలు–యెరూషలేం విధ్వంసం' అనే ఈ గ్రంథాన్ని అంతియోకస్ ఎపిఫేన్సు యెరూషలేం పై దాడి చేసి దానిని పట్టుకొనిన నాటినుండి రోమన్లు యెరూషలేమును విధ్వంసం చేసేవరకు గల చరిత్రను 7 పుస్తకాలలో వివరించాడు యోసిఫస్.

| పుస్తకం సంఖ్య | వివరణ | అధ్యాయాల సంఖ్య |
|---|---|---|
| 1 | అంతియోకస్ ఎపిఫేన్సు నుండి హేరోద్ ది గ్రేట్ వరకు గల 167 సంవత్సరాల యెరూషలేం చరిత్ర | 33 |
| 2 | హేరోదు మరణించిన దగ్గర నుండి యెరూషలేమును స్వాధీనం చేసుకొనమని వెస్పేషియన్ ను నీరో చక్రవర్తి పంపేవరకు గల 69 సంవత్సరాల చరిత్ర | 22 |
| 3 | యూదులను అణచడానికి వెస్పేషియన్ వచ్చిన దగ్గర నుండు గమాలాని పట్టుకున్నంత వరకు | 10 |
| 4 | గమాలాని పట్టుకున్న దగ్గర నుండి యెరూషలేమును పట్టుకోవడానికి టైటస్ వచ్చేవరకు గల మధ్యకాలం ఒక్క సంవత్సరం | 11 |
| 5 | ఆరు నెలల విరామ సమయం, యెరూషలేమును పట్టుకొనుటకు టైటస్వచ్చిన నాటినుండి యూదులను ఎక్కువ నాశనం చేసేవరకు | 13 |
| 6 | యూదుల కడపటి స్థితి నుండి యెరూషలేమును టైటస్ పూర్తిగా స్వాధీనం చేసుకునే వరకు – అనగా ఒక నెల కాలం | 10 |
| 7 | టైటస్ యెరూషలేమును స్వాధీనం చేసుకున్న దగ్గర నుండి కురేనియా వద్ద యూదుల తిరుగుబాటు చేసేవరకు గల మూడు సంవత్సరాల చరిత్ర | 11 |

మసాదా చరిత్రతో ఈ పుస్తకం ముగుస్తుంది. మసాదా యూదుల చివరి బలమైన దుర్గం. క్రీ.శ 73లో రోమీయులు దీనిని స్వాధీనం చేసుకున్నారు. యెరూషలేము నాశనం చేయబడిన తరువాత 3 సంవత్సరాలకు మక్కబేయుల చరిత్ర కుడా ఇక్కడనే ప్రారంభమయ్యింది.

యూదులకు రోమన్లకు మధ్య జరిగిన యుద్ధాన్ని గూర్చి ఆ తరువాత జరిగిన తిరుగుబాటును గూర్చి కూలంకషంగా వివరించబడిన గ్రంథం ఇది. యూదుడిగా, రోమన్ల మద్దతుదారునిగా వుంటూ యోసీఫస్ యథాతథంగా అందించిన ఈ విలువైన చరిత్రను చదవడం ద్వారా క్రొత్త నిబంధన కాలంలోని అనేక చారిత్రాత్మక విషయాలను పాఠకులు విపులంగా అర్థం చేసుకోగలరు.

**– సహోదరి.రూత్ వినయ్,** రంగారెడ్డి.

# Prayer Warrior

Ephesians 6:10-18



# డిసెంబర్ 2019
# ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో-ఆర్డినేటర్ సహెూ. వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: ఖమ్మం - సహెూ. దయాకర్
వరంగల్ - సహెూ. యం. అనీల్
స్టాఫ్: సహెూ. రాజేష్ దాసరి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ సహెూ. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహెూ. కె. కిరణ్ కుమార్,

**వరంగల్:** జరిగిన ఓటి సర్వే, టెస్టిమోని రిట్రీట్, ఇటిఅర్ ఫ్యామిలీ కాన్ఫరెన్స్, వడ్డెపల్లిలో నూతనంగా ప్రారంభించబడిన గర్ల్స్ బైబిల్ స్టడీ, అనేక హాస్టల్స్‌లో జరుగుతున్న బాయ్స్ బైబిల్ స్థడీస్ బట్టి స్తుతించండి.

కెయులో బాయ్స్ బైబిల్ స్టడీ కొనసాగింపబడునట్లు, అర్థవంతమైన ఇబియస్ మరియు బిబియస్ కొరకు, ఇయు కమిటీ మెంబర్స్, స్టూడెంట్స్ స్టడీస్, ఆత్మీయ ఎదుగుదల కొరకు, బ్రదర్.సునీల్ ఆరోగ్యం, స్టాఫ్ తల్లిదండ్రులైన శ్రీమతి మరియు శ్రీ క్రిష్టఫర్ గార్ల ఆరోగ్యం, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ నిమిత్తం, సిస్టర్ రజని సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**నర్సంపేట:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బైబిల్ స్టడీస్ వెన్యు, బి.టెక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, జ్వరము మరియు తలనొప్పితో బాధపడుచున్న విద్యార్థి సాయి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ సునీల్ జాబ్, మినిస్ట్రీ బాలెన్స్ చేయునట్లు, సునీల్ వివాహం, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**ఘనపూర్:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బైబిల్ స్టడీస్ వెన్యు, బి.టెక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**జనగాం:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బైబిల్ స్టడీస్ వెన్యు, బి.టెక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**తొర్రూర్:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బి.టెక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ ఉపేంద్ర వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**రాంపూర్:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, బైబిల్ స్టడీస్ వెన్యు, బి.టెక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ అరుణ్ మరియు రాజు బయోడిగ్రేడబుల్ ఇండస్ట్రీ నిమిత్తం, వారు ఇండస్ట్రీమరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు ప్రార్థించండి.

**ములుగు:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్.శంకర్ కుటుంబ ఆశలను దేవుడు తీర్చునట్లు, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న బ్రదర్.శంకర్ కొరకు ప్రార్థించండి.

**పరకాల:** బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**మహబూబాబాద్:** గడచిన నెలలో జరిగిన ఇసి, క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన 13 మంది స్టూడెంట్స్ బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఫాలో అప్ కొరకు, డెంగ్యు జ్వరంతో బాధపడుచున్న బ్రదర్.అనుదీప్ కుమారుడు శ్రీజన్ ఇమ్మాన్యుయేల్ కొరకు, స్టూడెంట్స్ దర్శనం కలిగి పరిచర్యలో చొరవ చూపించునట్లు ప్రార్థించండి.

**ఏటూరునాగారం:** స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు, ఇక్కడ పరిచర్య చేయుటకు గ్రాడ్యుయేట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**కొత్తగూడెం:** క్రమంగా జరుగుచున్న ఇ.జి.యఫ్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ అర్థవంతంగా కొనసాగునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అవివాహిత గ్రాడ్యుయేట్లు జాషువా దానియేల్, నిఖిల్ ఉదయ్, షైస్టల కొరకు, క్రిస్మస్ ప్రోగ్రాం నిమిత్తం ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణా**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ : – సహో. నెహెమ్యా

**కాటారం:** డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన విద్యార్థులను బట్టి, రిసోర్స్ పర్సన్స్ ట్రైనింగ్‌కు అటెండ్ అయిన గ్రాడ్యుయేట్స్ బట్టి స్తుతించండి.

అన్ని బిబియస్‌లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, సిస్టర్.ఇందు సుఖప్రసవం నిమిత్తం, పరిచర్యకై దేవుని పిలుపు కోసం వేచియున్న బ్రదర్.ప్రశాంత్ కొరకు, సిస్టర్ రుక్మాల వివాహం దేవుని చిత్త ప్రకారం జరుగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**కరీంనగర్:** ఇ.యు మరియు ఇ.జి.యఫ్ నడిపించుటలో దేవుని కృపను బట్టి, న్యూ గ్రాడ్యుయేట్స్ యాడ్ అయినందులకు, బ్రదర్.రాజకుమార్ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం అటెండ్ అయినందుకు, ఇద్దరు పాస్టర్స్ కాన్ఫరెన్స్‌కి అటెండ్ అయినందుకు, జిల్లా కమిటి మెంబర్లు యాక్టివ్‌గా పనిచేయుటను బట్టి స్తుతించండి.

గర్ల్స్ మినిస్ట్రీ కొరకు, బ్రదర్.ప్రవీణ్ ఫ్యామిలీ సెటిల్మెంట్ కొరకు, బ్రదర్.జాన్, రాజేష్, రమేష్‌ల కొరకు, మైక్రో ప్రేయర్ సెల్స్ జరుగునట్లు, లేడి గ్రాడ్యుయేట్ హెల్పర్ కొరకు, పెద్దపల్లి మినిస్ట్రీ రీ స్టార్ట్ అగునట్లు, అప్ కమింగ్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**చెన్నూరు:** రెగ్యులర్ బైబిల్ స్టడీస్, స్టూడెంట్ (స్వప్న, ఉష సీనియర్ ఇంటర్), క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**గోదావరిఖని:** జరుగుతున్న గర్ల్స్ మరియు బాయ్స్ బైబిల్ స్టడీస్, అర్థవంతమైన ఇ.జి.యఫ్, నూతనంగా యాడ్ అయిన కుటుంబాలు, బ్రదర్.దేవిడ్‌కు వృత్తిలో వచ్చిన అవార్డ్స్ బట్టి స్తుతించండి.

ఎంపిసిలు, ప్రేయర్ వాక్స్ ఎఫెక్టివ్‌గా ఉండునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, జిడిసిలో బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, నూతన ఇ.యు మరియు ఇ.జి.యఫ్ కమిటి కొరకు ప్రార్థించండి.

**పెద్దపల్లి:** జరిగిన డిటి క్యాంప్ బట్టి స్తుతించండి.

ఇ.జి.యఫ్ క్రమంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్లు బ్రదర్. శీధర్, బ్రదర్.రాజ కుమార్, సిస్టర్.వనిత వివాహం నిమిత్తం, లోకల్ గ్రాడ్యుయేట్లు బ్రదర్.నాగరాజు, బ్రదర్.శ్రీధర్ కెరీర్ స్థానిక పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణా**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**గజ్వేల్:** గజ్వేల్‌లోని ఎడ్యుకేషన్ హబ్‌లో గల కేజీ టూ పీజి కాలేజిలో పరిచర్య కొరకు, స్టూడెంట్ ప్రణయ్, ప్రమోద్ పరిచర్యలో చొరవ కొరకు, క్రమంగా ఇ.జి.యఫ్ జరుగుటకు, జరుగబోయే క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, బాయ్స్ మరియు గర్ల్స్ మినిస్ట్రీ అభివృద్ధి కొరకు ప్రార్థించండి.

**సిద్దిపేట:** గవర్నమెంట్ మెడికల్ కాలేజి విద్యార్థినీలకు ప్రారంభించబడిన బైబిల్ స్టడీని బట్టి, క్రమంగా జరుగుతున్న డిగ్రీ బాయ్స్ బైబిల్ స్టడీని బట్టి, గ్రాడ్యుయేట్ హెల్పర్ బ్రదర్.సుధాకర్ సంవత్సరం నుండి సిద్దిపేట పరిచర్యలో ప్రభువు వాడుకున్నదానిని బట్టి స్తుతించండి.

క్రమంగా స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్ మరియు ఇ.జి.యఫ్ జరుగులాగున, గర్ల్స్ మినిస్ట్రీ కాంటాక్స్ కొరకు, గ్రాడ్యుయేట్స్ కొరత తీర్చబడుటకు, జరుగబోయే క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, బ్రదర్.నాగరాజు మరియు బ్రదర్.ప్రకాష్ భవిష్యత్తు, వివాహాల కొరకు, స్టూడెంట్ బ్రదర్.ప్రశాంత్ కుటుంబం రక్షణ కొరకు, సిద్దిపేట పరిచర్య అభివృద్ధి కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** కొనసాగుతున్న ఇ.జి.యఫ్, ఇబ్రహీంపట్నం ఇ.బి.యస్ బట్టి స్తుతించండి.

బ్రదర్.నవీన్‌కు నెక్ పెయిన్ నుండి స్వస్థత, సిస్టర్.సాహస మరియు సహనల తండి ఆరోగ్యం, మెట్‌పల్లిలో ఇబియస్ స్టార్ట్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి.

**ప్రార్థించండి!**

**సహోదరి.రూత్ దేవిడ్ బొల్లంపల్లి, విద్యానగర్ జోన్, గారి తండ్రి గారైన మద్దిరాల.జాన్ రాజ్ గారు తేది:7-12-2019 న ప్రభువు పిలుపునందుకుని మహిమలో ప్రవేశించారు. విడవబడిన కుటుంబ సభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి.**

**సెంట్రల్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రీయేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్ కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్ నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సాలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్
సహోదరి. ప్రవల్లిక

**సైదాబాద్:** అక్టోబర్‌లో జరిగిన ప్రేయర్ డే, బ్రదర్.జ్ఞాన్‌రాజ్‌కు అనుగ్రహించిన రికవరీ, యాక్సిడెంట్‌లో గాయపడిన బ్రదర్.సురేశ్ వాకర్ సహాయంతో నడవగలుగుటను బట్టి, బ్రదర్.అనిల్‌కు వచ్చిన ఏపి సచివాలయం జాబ్, బ్రదర్.గోపి ఆక్సఫర్డ్‌లో రీసెర్చ్ ప్రెజెంటేషన్‌కు ఎంపిక అయినందులకు స్తుతించండి.

బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, బ్రదర్.జ్ఞానరాజ్‌కు పూర్తి స్వస్థత, ఇ.యు మరియు ఇ.జి.యఫ్ సభ్యులందరికి యు.ఇ.యస్.ఐ దర్శనం, సంతోషనగర్ ప్రాంతంలో విశ్వాస విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** దేవుడు అనుగ్రహించిన సహవాసం, నూతన స్టూడెంట్స్ బట్టి సుత్తించండి.

బ్రదర్.నితిష్ ఎం.టెక్ ప్రాజెక్ట్, బ్రదర్.దిలీప్ గృహ నిర్మాణం, సిస్టర్.స్పందన పోటీ పరీక్షలకై సిద్ధపాటు, బ్రదర్.రామకృష్ణ కుటుంబ రక్షణ, అందరి ఆత్మీయ ఎదుగుదుల, గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:** క్రమంగా, అర్థవంతంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్, ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన 3 కుటుంబాలు, క్రిస్మస్ ప్రోగ్రాం ప్లానింగ్ బట్టి స్తుతించండి.

సిస్టర్.స్వర్ణకళ సుఖప్రసవం కొరకు, బ్రదర్.కరుణాకర్ నూతన గృహ నిర్మాణం నిమిత్తం, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**సైనికపురి:** జరిగిన క్వాలిటి డే, బ్రదర్.ప్రేమసాగర్, బ్రదర్.కమల్ మరియు అతని తల్లిగారికి బ్రదర్.గగన్‌లకు దేవుడు అనుగ్రహించిన ఆరోగ్యం కొరకు, బ్రదరు.సాగర్ బాబుకు ఇన్ఫోసిస్ నందు వచ్చిన జాబ్‌ను బట్టి స్తుతించండి.

ఇసిఐఎల్, నగరంలలో ప్లాన్ చేసిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, బైబిల్ స్టడీస్ ఎఫెక్టివ్‌గా ఉండునట్లు, మైక్రో ప్రేయర్ సెల్స్, అందరు క్వయిట్ టైం అర్థవంతంగా చేసికొని పరిచర్యను బాలెన్స్ చేయునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** క్రమంగా జరుగుచున్న పరిచర్య, సిస్టర్.మేరి రాణి వివాహం బట్టి సుత్తించండి.

గ్రాడ్యుయేట్స్ అందరు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, నూతన కాంటాక్స్ కొరకు, అవుట్ రీచ్ (నిఫ్ట్, శ్రీ వెంకటేశ్వర కాలేజి, అంబేద్కర్ కాలేజి, ఉర్దూ యూనివర్సిటీ, కార్పోరేట్ కాలేజిలు) కొరకు, ఇ.జి.యఫ్ మంత్లీ కాంట్రిబ్యుషన్, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ నిమిత్తం, ఇ.జి.యఫ్ ఎఫెక్టివ్‌గా ఉండునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయిన గ్రాడ్యుయేట్స్, న్యూ స్టూడెంట్ కాంటాక్ట్స్ బట్టి స్తుతించండి.

చందానగర్, పాపిరెడ్డి నగర్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, న్యూ స్టూడెంట్స్ ఫాలోఅప్, సీనియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, బిహెచ్ఇఎల్ జోన్ స్టూడెంట్ తండ్రి గారైన పాస్టర్.ఆలిస్ విక్టర్ ఆరోగ్యం, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, సిస్టర్.నిస్సీ సుఖ ప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్‌సియు:** సిస్టర్.నయోమికి ఇచ్చిన ఆరోగ్యం, స్టడీస్, నూతన విషయాలు బోధిస్తున్న చక్కని ఫెలోషిప్ బట్టి స్తుతించండి.

సెమిస్టర్ ఎగ్జామ్స్, హిస్టరీలో నెట్ ఎగ్జాం, ఫ్యామిలీ ఆత్మీయ ఎదుగుదల, కెరీర్ మరియు ఫ్యూచర్ కొరకు ప్రార్థించండి.

**ఓయు:** బాయ్స్‌కు స్టార్ట్ అయిన బైబిల్ స్టడీ, క్యాంపస్‌లో రెగ్యులర్‌గా జరుగుచున్న బిబియస్, ఇబియస్ ప్రేయర్ సెల్స్, ఎం.టెక్ స్టూడెంట్స్ ఫైనల్ ప్రాజెక్ట్ కంప్లీట్ అయినందులకై, ఇసి స్టూడెంట్స్‌కు జరిగిన ఫాలోఅప్ బట్టి స్తుతించండి.

సెమిస్టర్ ఎగ్జామ్స్, గేట్ ఎగ్జామ్స్ రాస్తున్న స్టూడెంట్స్ కొరకు, బ్రదర్.జాన్ కెరీర్‌లో దేవుని నడిపింపు కొరకు, అన్ని హాస్టల్స్‌లో న్యూ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**అమీర్ పేట్:** ముగ్గురు గర్ల్ స్టూడెంట్స్ డిటి క్యాంప్ అటెండ్ అయినందుకు, బ్రదర్.హనుమంతరావుకు ఇచ్చిన పంచాయత్ సెక్రటరీ జాబ్, రెగ్యులర్‌గా జరుగుచున్న బైబిల్ స్టడీస్, నూతనంగా యాడ్ అయిన సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్.సుజాత మరియు సిస్టర్.చందనలను బట్టి

స్తుతించండి.

ప్లాన్ చేసిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, బ్రదర్.మస్తాన్ దంపతులకు దేవుడు గర్భఫలము అనుగ్రహించునట్లు, సిస్టర్.ఫరీదా డెలివరీ, సిస్టర్.శిరీష ఆరోగ్యం, కాన్సర్‌తో బాధ పడుచున్న బ్రదర్.శ్రీనివాస్ తల్లి ఆరోగ్యం కొరకు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుల నిమిత్తం ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** జిఐఇఇ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, జోఆస్‌కి దేవుడు ఇచ్చిన మంచి ఆరోగ్యం, బ్రదర్.సుగుణాకర్‌కు డెంగ్యు జ్వరం నుండి స్వస్థత, బ్రదర్.క్లెమెంట్ బర్త్ డే బట్టి దేవునిని స్తుతించండి.

ఇయు స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ లైఫ్, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, అందరు రెగ్యులర్‌గా కాంట్రిబ్యుట్ చేయులాగున, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, సిస్టర్.వినోలియా కుమార్తె చెల్సీ ఆరోగ్యం కొరకు, బ్రదర్.రాంబాబు యొక్క తల్లి సిస్టర్.రేణుక కంటి ఆపరేషన్, బ్రదర్.అశోక్ తల్లిదండ్రుల రక్షణ కొరకు, సిస్టర్.అర్చనకు జాబ్, బ్రదర్.విష్ణు యుపిఎస్సీ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ నిమిత్తం, బ్రదర్.సుగుణాకర్ తల్లి దేవమ్మ కంటి చికిత్స కొరకు, బ్రదర్.శ్రీనివాస్ కుటుంబ

రక్షణ మరియు జాబ్, మినిస్ట్రీలను బాలెన్స్ చేయునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** జరిగిన జిడిసి ప్రోగ్రాం, అటెండ్ అయిన విద్యార్థులందరి బట్టి స్తుతించండి. జరుగనున్న జె.యన్.టి.యు శ్రీ చైతన్య, జిఆర్ఐఇటి, డిఆర్కే కళాశాలల క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, పెరాలసిస్‌తో బాధ పడుచున్న సిస్టర్.గ్రేస్ తల్లి గారైన నాంచారమ్మ పూర్తిగా కోలుకొనునట్లు, ఎగ్జామ్స్ రాయుచున్న స్టూడెంట్స్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ కొరకు, గ్రాడ్యుయేట్లు అందరు పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** సిస్టర్.సంధ్యకు దేవుడు అనుగ్రహించిన గర్భఫలాన్ని బట్టి స్తుతిస్తూ వారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి. బ్రదర్.పాల్‌కు గవర్నమెంట్ జాబ్, బ్రదర్.రంగారావు ఫ్యామిలీ, బ్రదర్,కోటేశ్వరావు ఫ్యామిలీ కొరకు, సిస్టర్.రత్న సహోదరుల రక్షణ కొరకు, ఇజియఫ్ మరియు బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

మహేశ్వరం: సహోదరి.బ్యూలా రామభద్ర సుఖ ప్రసవం, సహో.జి.ప్రసాద్ తండ్రి గారైన తాతారావు గారి సంపూర్ణ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

### సౌత్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహో. ఓబులేసు

నల్గొండ – యన్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

**దేవరకొండ:** బ్రదర్.పి.అనిల్ పిజీలో పాస్ అయినందులకు, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి సుత్తించండి.స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్‌కు క్రమంగా వచ్చునట్లు, ఎగామ్స్‌కి ప్రిపేర్ అవుతున్న డిగ్రీ మరియు పిజీ విద్యార్థుల కొరకు, అవుట్ గోయింగ్ విద్యార్థుల నిమిత్తం ప్రార్థించండి.

**నల్గొండ:** మిని డిటి క్యాంప్, ఇజియఫ్ ఫ్యామిలీ హెల్త్, ఇబియస్, బిబియస్ రెగ్యులర్‌గా జరుగుతున్నందుకు సుత్తించండి. బ్రదర్.రమేష్ కుమారుడు రిచర్డ్ శామ్యూల్ రక్షణ మరియు చదువు కొరకు, బ్రదర్.సుధాకర్ కుమారుడు స్టీఫెన్ ఇనాక్ నోస్ ప్రాబ్లమ్‌ను దేవుడు స్వస్థపరచులాగున, బ్రదర్.వెంకన్న ఇంటి నిర్మాణంలో దేవుడు ఆర్థిక అవసరాలు తీర్చులాగున, దేవుని పిలుపు అందుకున్న సిస్టర్.డైసీ ఎబినేజరు గారి తల్లిని బట్టి వారి కుటుంబానికి దేవుని ఆదరణ కలుగునట్లు, టీఎస్ ఆర్టీసి కండక్టర్ బ్రదర్.గురునాథం జాబ్ కొరకు, మహత్మా గాంధీ యూనివర్సిటీ స్టూడెంట్స్ కొరకు, న్యూ అడ్మిషన్ స్టూడెంట్స్ కొరకు, ఇసి క్యాంపు తేదీలు మరియు అకామిడేషన్ కొరకు, క్రమంగా ఇబియస్, జిబియస్ ఎంపిసిలు జరుగులాగున, బ్రదర్ బాబురావు కుమార్తెల చదువుల కొరకు, దేవుని పిలుపు అందుకొన్న బ్రదర్.సెల్విన్ యొక్క అన్న గారి కుటుంబ ఆదరణ కొరకు, డిటి క్యాంపు మరియు మిని డిటి క్యాంపు అటెండ్ అయిన స్టూడెంట్స్ ఫాలో అప్ కొరకు, వారు విద్యార్థి పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, పాలిటెక్నిక్ మరియు ఎంజియు స్టూడెంట్స్ రిజల్ట్స్ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** జరిగిన మిని డిటి, బ్రదర్.రమేష్ మరియు సిస్టర్.సుజాత క్షేమంగా ఇండియా తిరిగి వచ్చినందులకై స్తుతించండి. బ్రదర్, రవి తల్లి గారి ఆరోగ్యం కొరకు,

బ్రదర్, రత్నాకర్ ఫ్యామిలీ, మినీ డిటి ఫాలో అప్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్ మరియు వివాహం కొరకు, ఫెలోషిప్ పిక్నిక్ మరియు క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన ఆరుగురు బాయ్స్ మరియు ఆరుగురు గర్ల్స్ బట్టి స్తుతించండి. డిగ్రీ ఎగ్జామ్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, రెగ్యులర్ ఎంపిసిల కొరకు ప్రార్థించండి.

**కల్వకుర్తి:** క్రిస్మస్ ప్రోగ్రాం కొరకు, బ్రదర్.జగదీష్ కుటుంబం చురుకుగా పరిచర్యలో పాల్గొనునట్లు, బ్రదర్.శంకర్ వివాహం కొరకు, పరిచర్యలో చురుకుగా పనిచేయునట్లు, రెగ్యులర్ ఇ.జి.యఫ్ కొరకు, బ్రదర్. జగదీష్ కుమార్తె వివాహము కొరకు, విద్యార్థి పరిచర్య అభివృద్ధి కొరకు ప్రార్థించండి.

**అచ్చంపేట:** రెగ్యులర్ ఇజియఫ్ కొరకు, విద్యార్థుల పరిచర్య అభివృద్ధి కొరకు, క్రిస్మస్ మరియు ఫాలో అప్ కొరకు, బ్రదర్. ఫెర్రీ రాయ్ కుటుంబం మరియు బ్రదర్. శ్యామ్యుల్ జాన్ చురుకుగా పరిచర్యలో పాల్గొనునట్లు మరియు వివాహము, సిస్టర్.జ్యోత్స్నకు దేవుడు ఇచ్చిన ఉద్యోగమును బట్టి స్తుతిస్తూ మరియు బ్రదర్.విజయ్ కుమార్ ట్రాన్స్‌ఫర్ కొరకు(విజయనగరం నుండి తెలంగాణకు) ప్రార్థించండి.

**నారాయణపేట:** క్రిస్మస్ ప్రోగ్రామ్ జరుగులాగున, విద్యార్థుల పరిచర్య అభివృద్ధి కొరకు ప్రార్థించండి.

**పెబ్బేరు:** నూతనంగా ప్రారంభించబడిన ఇజియఫ్ రెగ్యులర్‌గా జరుగులాగున, విద్యార్థుల పరిచర్య స్థిరముగా కొనసాగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్ జరుగునట్లు ప్రార్థించండి.

## వార్తలు

**1. మహిళల భద్రత – రక్షణ పై ప్రజలలో మరింత పూర్తి అవగాహన పెంచాలని, అప్పుడే వేధింపుల నివారణ సాధ్యమవుతుందని హోం మంత్రి మహమూద్ అలీ 'దిశా' ఘటన నేపధ్యంలో అన్నారు.**

**2.చట్టాలను కఠినతరం చేసినా మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోవడానికి కారణం ఇలాంటి నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర తీర్పులు రాకపోవడమేనని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు.**

**3.రాష్ట్ర పోలీసు విభాగం హాక్–ఐలో కీలక మార్పు చేసింది. మొబైల్ డేటా అందుబాటులో లేని/ఆన్‌లో లేని సందర్భాల్లో ఎస్.ఒ.ఎస్ ను సమర్థవంతంగా వినియోగించుకొనేలా డయల్–100 ను అనుసంధానం చేసింది. ఎస్.ఒ.ఎస్ బటన్ నొక్కితే అది ఫోన్‌కాల్‌గా మారి డయల్–100 కు చేరుతుంది.**

**4.వచ్చే విద్యా సంవత్సరం నుండి మహిళల భద్రత కోసం సమాజం ఆలోచనల్లో మరింత మార్పు తీసుకురావాలని పాఠ్యాంశాలలో బాలికావివక్ష, లింగ సమానత్వం, వేధింపులకు చట్టపరమైన శిక్షలు మొదలగు అంశాలను చేర్చుటకు ప్రభుత్వం నిర్ణయించింది.**

**5.మహిళ ఫీల్డ్ అధికారులకు భద్రత కల్పించాలని టి.జీ.వో సంఘం అధ్యక్షురాలు వి.మమత ప్రభుత్వాన్ని కోరారు.**

**6.సూడాన్ రాజధాని ఖార్టూమ్‌లోని సీలా సిరామిక్ పరిశ్రమలో ఎల్పీజీ ట్యాంకర్ పేలడంతో 23 మంది దుర్మరణం పొందగా అందులో భారతీయులు 18 మంది ఉన్నారు.**

## విద్యార్థి వెలుగు సమాచారం

డిసెంబర్ '19 సంచికతో 'విద్యార్థి వెలుగు' మాసపత్రిక రెండు వసంతాలు పూర్తి చేసుకుంది. విద్యార్థి, గ్రాడ్యుయేట్, స్టాఫ్ ఆధ్యాత్మిక మేలుకై దేవుడిచ్చిన ఈ వెలుగును బట్టి దేవుని స్తుతిద్దాం. ఈ రెండు సంవత్సరములు మీ ప్రార్థన ప్రోత్సాహము కొరకై మీకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. 'విద్యార్థి వెలుగు' చందాదారులుగా చేరి అనేకమంది విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను చందాదారులుగా చేర్పించిన ప్రతి సభ్యునికి ఎడిటోరియల్ బోర్డు తరుపున అభినందనలు తెలుపుచున్నాను.

జనవరి 2020 నూతన సంవత్సరములో త్రైవార్షిక ఆత్మీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ కలసికొనుచున్నాము. ఆ సదస్సులో ప్రతి ఒక్కరు మన 'విద్యార్థి వెలుగు' ఆధ్యాత్మిక మాసపత్రికను కలిగి ఉండేలా ప్రోత్సహిద్దాము.

మన 'విద్యార్థి వెలుగు' పాఠకులనుండి 'వెలుగు' సకాలంలో అందడం లేదని, ఆలస్యంగా అందుతుందని, ఇప్పటివరకు ఒక్క సంచిక కూడ అందలేదని రాష్ట్ర కార్యాలయానికి ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఈ విషయంలో మేము చింతిస్తున్నాము. ప్రతి నెల 10, 12వ తేదీలలో స్థానిక తపాలా కార్యాలయంలో పోస్ట్ చేస్తున్నాము. చిరునామ మార్పులు, లోపాలు, రవాణా జాప్యం, చిరునామాదారునికి చేర్చడంలో అశ్రద్ధ, సబ్‌స్క్రిప్షన్ గడువు పూర్తి కావడం, రెన్యువల్ చేయకపోవడం మొదలగు కారణముల వలన ఈ సమస్య తలెత్తుతుంది. ఈ లోపాలన్నీ సరిదిద్దడానికి కార్యాలయ సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. దయతో సహకరించ మనవి. మీ అనుదిన ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకొనండి. మీ ఏరియా పోస్టుమ్యాన్‌ను కూడా కలసి మీ చిరునామా వివరములు తెలియజేయండి.

మీ చిరునామా మార్పులు, సలహాలు, వ్యాసాలు, ప్రకటనలు, కవితలు, అత్యవసర ప్రార్థనాంశాలు editorvv2018@gmail.com మాత్రమే పంపండి. ప్రార్థనాంశాలు ప్రేయర్ లింక్ https://goo.gl/forms/SVhYsAWBwEsDhVA72 మాత్రమే పంపండి.

Continue 23 page...

# From the Secretary's Desk...



## SECOND EXECUTIVE COMMITTEE MEETING OF 2019-20 DIGEST:

**(Held on 24th November'19)**

**EDUCATING STUDENTS ON V.V. ARTICLES:**EC has decided to advise the constituency to allot 10 minutes and read one VV article in every BBS, so that all the EU students would be aware of VV articles. This practice can be introduced in EGFs also.

**GIRLS MINISTRY DEVELOPMENT:** EC has decided to identify one place as focus place in every district where girls' ministry is in pioneering stage. GMD can work on improving girls' ministry in this area with the help of GMD members and lady staff.

**TC, 2020 VENUE:**EC has decided to change the venue of TRICON to "St. Mary's College of Engineering and Technology, Batasingaram, Hyderabad.

**ELIGIBILITY CRITERIA FOR TC DELEGATES:**Minimum criteria for registering for TRICON for students is as follows: The student must be attending bible studies for at least 1 year, having consistent Christian life and have attended DT camp.

**V.V. SUBSCRIPTIONS:**EC has decided to raise the number of VV subscriptions from 755 to 1350.

**CORPUS FUND FOR V.V. FOR SELF-SUFFICIENCY:**EC has decided to raise at least Rs. 20-25 lacs as corpus fund for making VV magazine self-sufficient.

**ATTACHING OUTGONE STUDENTS TO EUs and EGFs:**EC has decided to run a pilot project in 20 EUs and EGFs to attach outgone students to UESI ministry effectively. It was observed that only 20% of the outgone students are being attached to EUs and EGFs. The proposed pilot project would help in improving the percentage. As part of the project, each of these EUs and EGFs would maintain outgone students diary properly and would conduct special programs for outgone students. Also a special card(like a book marker)will be created for outgone students.

**CAREER GUIDANCE HELP DESKS:**EC has decided to request Dept. of Career Guidance to prepare a brochure to give awareness to church going students about career. The brochure can be distributed in churches. We can have small stalls manned by our people at the churches during distribution, to clarify doubts. The brochure will help 10th class and Inter students to make right career decisions, will create awareness of UESI to the parents,elders and pastors and will help in getting new contacts.

**UESI-TS CALENDARS AND DIARY FOR 2020:**EC has decided to print 1200 Telugu calendars, 300 English calendars and 300 diaries.

**STUDENTS VOLUNTEERS' PROGRAM (S.V.P):**EC has decided to request Missions department to send eight students underStudent Volunteer Program to Bihar in the month of March, 2020.

**SEPARATE FUND FOR STAFF TRAINING:**EC has decided to open separate fund for staff who are going for theological studies and trainings/courses to equip themselves.

**APPOINTMENTS:** EC has decided to appoint Mr.DameraSudhaker of Karimnagar,presently working as Graduate Helper at Siddipet,as staff coordinator with effect from 1st January,2020. He will be under training for three months at State office.

With Christian salutations,

Your servant for Christ

**A.JUSTIN ANANDRAJ**

Secretary, UESI-TS



# ప్రీ – క్రిస్మస్ నిర్వహణ

– సహో.జాన్ భూషణం, నల్లకుంట.

క్రిస్మస్ ఒక సంబరమే కాదు, దేవుడు మానవాళికి యేసుక్రీస్తు పుట్టుక ద్వారా మానవ జీవితంలో నిజ సంతోషాన్ని పంచే గొప్ప వేడుక. నిరాశ, నిశ్పృహ, అపరాధభావన, తాత్కాలిక ఆనందం, పరాధీనం, ఆత్మీయ గ్రుడ్డితనంలో జీవిస్తున్న నేటి యువతలో గాప్ప ఉత్సవాన్ని నింపే శక్తి క్రీస్తు జన్మ సందేశానికి ఉంది. అ సందేశాన్ని అందించటానికి వేదిక ఏదైనప్పటికీ, ప్రాముఖ్యంగా ప్రీ–క్రిస్మస్ నిర్వహణలో కొన్ని జాగ్రతలు, మెలుకవలు పాటిద్దాం. అవి ఏమిటో ఇప్పుడు చూద్దాం!

**1.ప్రార్థన:** అప్పటికే ఇయర్ ప్లాన్‌లోని ఎన్నో ప్రోగ్రామ్స్ నిర్వహించిన మనము క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను కూడ ప్రార్థన పూర్వకంగా నిర్వహించాలి. బైబిల్‌ను, యేసు క్రీస్తును, భక్తుల జీవితాలను తరచి చూచిన ప్రార్థనకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చినట్టు చూడవచ్చు. కాబట్టి నిర్వాహణకు ఇబ్బందులు ఎదురైనప్పుడు మాత్రమే కాక దేవుడు తన రక్షణ కార్యమును విద్యార్థుల హృదయములో జరిగించునట్లు విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, సాఫ్ట్, వర్తమానికులు అందరు భారంగా ప్రార్థించాలి. ఒక సారి విద్యార్థి గీతావళిలోని 40వ పాటలోని నాల్గవ వచనమును గుర్తు చేసుకొందాం.

ప్రార్థన లేని పరిచర్య (పని) – ఫలము నీయదుగా
వ్యర్థమయ్యే విద్యార్థులకై – కన్నీరు కార్చుమా.

**2.పని:** యేసుక్రీస్తు జన్మించిన సమయంలో, ప్రదేశములో హంగు ఆర్భాటాలు ఏమి లేవు. కాబట్టి డెకరేషన్స్ సందర్భ సహితంగా దేవుడు మెచ్చేవిగా, ఫిజికల్ ఎరేంజ్‌మెంట్స్‌లో భాగంగా మాత్రమే ఉండాలి. ప్రోగ్రామ్స్‌కు నెల ముందునుండే బ్యాక్‌గ్రౌండ్ వర్క్ ప్రారంభించాలి. సాంగ్స్, స్కిట్స్, కోరియోగ్రఫీ ప్రాక్టీస్, షార్ట్ ఫిల్మ్, ఫాంపేట్స్ (ఎవరి విలక్షణ వ్యక్తి మొదలగునవి...), ఆల్టర్ కాల్/ఫీడ్ బ్యాక్ ఫామ్స్, పెన్నులు, స్నాక్స్, వాటర్, సీటింగ్, లైటింగ్ ఎరేంజ్‌మెంట్స్, వర్తమానికులకు విద్యార్థుల నేపధ్యం గురించి తెలియజేయడం, ఏ సమయానికి వస్తున్నారో తెలుసుకోవడంలాంటి విషయాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్న సంబందిత విద్యార్థులు జాగ్రతగా చూసుకోవాలి. విద్యార్థులను ఆహ్వానించేటప్పుడు బలవంతంగా కాక ప్రేమతో మరియు ప్రార్థనపూర్వకంగా పిలవాలి. డైరక్టర్, సింగింగ్ టీమ్, వాద్యాలు ఉపయోగించేవారు ముందుగానే వచ్చి మైక్స్ మరియు ఇన్స్ట్రుమెంట్స్ ట్యూనింగ్ సరిచూసుకొవాలి. ప్రసుత్త పరిస్థితులలో విద్యార్థుల రూమ్స్, గ్రాడ్యుయేట్ల గృహాలు, క్రైస్తవ సంస్థల ఆవరణాలు ప్రోగ్రామ్స్ నిర్వాహణకు అనువైనవి. ఒకవేళ హాస్టల్స్, కళాశాలలు, ఫంక్షన్ హాల్స్‌లో నిర్వహించేటప్పుడు పర్మిషన్స్ తీసుకొవాలి. అలాగే హిందుత్వ భావాజాలం కలిగిన వ్యక్తుల నుండి ఆటంకాలు వస్తాయేమో తెలుసుకొని జాగ్రతపడాలి. నూతనంగా రక్షింపబడిన విద్యార్థులను, మిగతా విశ్వాస విద్యార్థులను ప్రోత్సాహిస్తు కమిటిమెంబర్స్, సీనియర్ ఎడ్వయ్‌జర్, గ్రాడ్చుయేట్లు, స్టాఫ్ అందరు కలిసి పనిచేయాలి.

**3.ప్రకటన:** దూతలు గొల్లలకు అందించిన వర్తమానం చిన్నదే అయినప్పటికి వారు క్రీస్తును వెదికి ఆయనను ఆరాధించుటకు వచ్చిరి. ఉపోద్ఘాతం, ఉదాహరణలు, విద్యార్థుల నేపథ్యం, వర్తమాన సమాచార సేకరణ కీలకమైనప్పటికి క్రీస్తు పుట్టుక ఉద్దేశాన్ని తెలియజేసే విధంగా వర్తమానం సిద్ధంచేసుకోవాలి. మన క్రిస్మస్ సందేశాలలో కూడ విద్యార్థలు క్రీస్తును వెదికి ఆయనకు ఆరాధికులుగా కావాలని ఆశిద్దాం!


**గమనిక:** గతంలో క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించిన అనుభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రార్థించి, పనిచేసి, ప్రకటిద్దాం! దేవుని రాజ్యవ్యాప్తిలో భాగస్థులవుదాం.

SMS చేయవద్దని కోరుచున్నాను. మీ ఇయు, ఇజియఫ్ పేరు తప్పని సరిగా వ్రాయగలరు.

'విద్యార్థి వెలుగు' మాసపత్రిక కోసం 2018 జనవరి నెలలో వార్షిక చందాదారులుగ చేరిన విద్యార్థులు, గ్రాడ్యుయేట్లలో చాలా మంది తమ సభ్యత్వమును రెన్యువల్ చేసుకోలేదు. కావున ఈ త్రైవార్షిక ఆత్మీయ సదస్సులో రెన్యువల్ చేసుకోవలసినదిగా కోరుచున్నాను. అదేవిధముగా జీవిత సభ్యత్వము పొందిన వారు కొందరు మొదటి వాయిదా మాత్రమే చెల్లించారు. ఈ ఆత్మీయ సదస్సులో వారు కూడ మిగిలిన రెండు వాయిదాలు పూర్తిగా చెల్లించవలసినదిగా కోరుచున్నాను.

ఈ త్రైవార్షిక ఆత్మీయ సదస్సులో సాఫ్ట్ కాపీ చందాదారులను ప్రోత్సహిద్దాం. ఇప్పటికే వార్షిక చందాదారులుగా ఉన్న విద్యార్థులు అదనంగా 50/-, గ్రాడ్యుయేట్లు 100/-, జీవితకాల సభ్యత్వం అయినచో 500/- చెల్లించినచో సాఫ్ట్ కాపీని పొందవచ్చు. నూతన చందాదారులు విద్యార్థులయితే 150/-, గ్రాడ్యుయేట్లయితే 300/-, జీవితకాల (10 సం॥లు) సభ్యులయితే 2000/- చెల్లించి హార్డ్ కాపీ మరియు సాఫ్ట్ కాపీని పొందవచ్చు. విదేశాలలోని సభ్యులయితే 2000/- చెల్లించి 10సం॥ పాటు సాఫ్ట్ కాపీని మాత్రము పొందవచ్చు.

మన స్నేహితులకు,బంధువులకు, సంఘస్తులకు 'విద్యార్థి వెలుగు' ను పరిచయం చేయడం మరువవద్దు.




# నాయకుడంటే నీలావుండాలి!

ఎన్నివేల మెట్లు దిగి వచ్చావో
చివరి మెట్టుమీద నన్ను కలవడానికి
అందరూ నాలో మట్టినే చూసారు
నువ్వు మాత్రం మెరుపును చూసావు

నకిలీ నాయకులంతా
పొడవాటి అంగీలుగా మారి
అంత:పురాల చుట్టూ అల్లుకుంటూవుంటే
నువ్వు మాత్రం
మురికి వాడల మధ్య
వజ్రాల్ని సానబెడుతూ కనిపించావు

సత్యసూత్రాల్ని
ఉపమానాల ఊటలుగా మార్చి
మా ప్రాణనాడుల్లోకి ప్రవహింపజేసావు
నువ్వు వదిలివెళ్ళే దూరాల్ని మేము చేరేలా
నువ్వు విత్తివెళ్ళే పంటను మేము కోసేలా
విశ్వదర్శనాన్ని మాలో విస్తరింపజేసావు

దయ్యం చేతిలో ఓడినప్పుడు
అవిశ్వాస అలలకింద మునిగినప్పుడు
పనికిరాని మా ప్రగల్భాలు విని
కోడి మూడుసార్లు కూసినప్పుడు
అస్తమించిన మా ఆత్మస్థైర్యం మీద
ఆశల పొద్దయి పొడిచావు

నమ్రత నాయకుని లక్షణమని
నీ చేతిలో నీళ్ళ గిన్నె చూసాకే తెలిసింది
లేకపోతే కుర్చీలు కిరీటాలే
మా నాయకత్వ నిర్వచనాలు

మమ్మల్ని కట్టడానికే గదా
నువ్వు గోధుమ రొట్టెలా విరిగిపోయావు
జట్టును పచ్చని చెట్టులా నిలబెట్టడానికి
నువ్వు ఎండిన కొయ్య మీద ఒరిగిపోయావు

అధికార వికార రూపాల
పీడకలలు మా నాయకులు
పదవుల్ని గెలిచారు తప్ప
హృదయాల్ని కాదు
నువ్వు మాత్రం సేవక నాయకుడివై
ప్రపంచాన్నే గెలిచావు

నాయకత్వ చరిత్రలో
నువ్వో కొత్త శకం
నాయకత్వ పుటల్లో
నీదే అసలు సంతకం

– ప్రసాద్ తాళ్ళూరి

## Report on SMTC 2019:

We praise God for our UESI – Telangana 5th State Missions Training Camp 2019 which was held from 5th to 12th October 2019 at the beautiful campus of Telangana State Study Centre, Jangampet. We thank each one of you for your consistent prayers and support for Missions Department and especially for SMTC 2019. The main theme for the SMTC – 2019 **"Messenger's Message to Millions…… Romans 15: 18 – 24.** Rev. Dr. J.N. Manokaran, Missiologist, Dr. YVR Prasanna Kumar, Asst. Professor, Mr. Saroj Kumar, State Secretary, Blessing Youth Mission, Rev. K. Gabriel, Twin Cities Staff and Mr. R. J. Prakash, Director, IT, Seva Bharath were the main speakers. Staff and Graduates took practical talks for the camp,




## Report on Missions Resource Persons Training Program:

We thank God for the beautiful learning program from 10th & 11th October 2019 at the Telangana State study centre. In this training program Mr. G Sudhir Gaddam, State Secretary taught us how to select the themes for the missions and present the missions message in the missions programs, Mr.Yella Swamy Kathy, Dept., Secretary dealt how to take UESI 4th AIM – missions in the missions retreats/ programs and Rev. Dr. J.N. Manokaran dealt with the challenging talks practically i.e., How to collect missions survey and present the survey in a way so that information inspires and excites people and present amazing work of God in mission field during the missions program and also he taught how to prepare and present the Missionary Biography.




**Yella Swamy Kathy**

Secretary, Missions Dept.,UESI–TS.



# DIABETES DIET CHART

**Perfect Diet Plan for Diabetes**

| | |
|---|---|
| Early Morning - 6.00 am | Milk / Coffee / Tea - 1 cup without sugar |
| Breakfast - 8.00 am | Idly / Dosa / Chappati - 3, Chutney without coconut<br>Upma; 1 cup, Ragi: 1 cup<br>Sambar; 1 cup |
| Snack - 11.00 am | Milk /Tea /Coffee: $^{1}/_{2}$ cup<br>Boiled Pulses / Green grams - 100 gm<br>Tomato soup: $^{1}/_{2}$ cup<br>Vegetable soup: $^{1}/_{2}$ cup<br>Buttermilk: 1 cup |
| Lunch - 1.00 pm | Boiled rice: $1^{1}/_{2}$ cup<br>Sambar / Rasarn / Buttermilk: 1 cup<br>Boiled Vegetable / Spinach: 2 cup<br>Curd 25 ml |
| Snack - 4.00 pm | Milk /Coffee /Tea<br>Boiled pulses / Green grams - 100 gm / Cucumber |
| Dinner - 8.00 pm | Chappati / Dosa : 4<br>Boiled vegetable : 1 cup, Upma : 1 cup |
| Before Bed - 10.00 pm | Milk: 1 cup |

**Vegetables**

| Edible | Inedible |
|---|---|
| Spinach and all kinds of leafy vegetables | Carrot, beetroot, plantain, radish pumpkin and all kinds of root vegetables |

**Non-Vegetarian**

| What to Eat | | Not to Eat |
|---|---|---|
| Egg white<br>Mutton - 50 gm<br>Chicken - 100 gm<br>Fish - 100 gm | Once in a week | Egg yellow part<br>Dry Fish |

**Oil**

| To be used | | Not to be used |
|---|---|---|
| Sunflower oil<br>gingelly oil<br>Groundnut oil | To be used equally | Coconut oil<br>Palm oil<br>Butter, ghee and vanaspati |

**Carbohydrates**

| To Eat | To Avoid |
|---|---|
| Apple, guava, orange & tomato - 1 piece | Sweets like sugar, jaggery, honey, cake, ice cream, jelly, chocolate, jam & candy |
| | Pickle, appadam, samosa, bhaji, chips, murukku & Vada |

Symptoms of Diabetes
1) Thirsty 2) Urinating often
3) Feeling very hungry 4) Weightless
5) Slow healing of sores and wounds
6) Illness increases 7) Fatigue
8) Irritability in feet

After Effects of Diabetes
1) Blindness / Eye damage 2) Kidney disease
3) Nerve damage 4) Blood vessel obstruction
5) Stroke 6) Slow healing of wounds

How to control diabetes
1) Healthy diet 2) Regular exercise
3) Medication

Regular check-ups for diabetic patients

➢ Tests to be done every month
- ✶ Blood sugar level

➢ Tests to be done 2 times in a year
- ✶ Foot examination ✶ Urine Test
- ✶ Urine albumin level ✶ HbA1c

➢ Tests to be done once in a year
- ✶ Eye check-up ✶ Ac lipids
- ✶ ECG ✶ Urine micro albumin

(Collection - From Missionary Upholders Trust, Health tips, Tamilnadu)


UESI-TS
TRICON-2020
UNITY
LOVE
PRAYER
- John 17:20-23
UESI - TS ★ TRICON 2020
Dates: 11th- 14th January 2020
Venue : St. Mary's Engineering College,
Deshmukhi(v) ,Near Ramoji Film City,
Behind Mount Opera, Batasingaram,
Hayathnagar, Hyderabad.
Speakers :
Expositions : Mr. TejdorTeiwsoh, Shillong
Devotions : Mr. K. David Rajkumar, Guntur
keynote address :Mr. A.S. Isaac, Mahabubnagar
Registration Process
1.Criteria for registration : Students must be attending Bible Studies for atleast 1 year, having consistent Christian life and have attended DT camp
2.Google pay or Phone pay apps may also be used to transfer the Registration Amount by entering account number and IFSC Code
Note: 50% registration amount should be paid during the online registration and balance 50% is payable at the conference venue. If anyone wants to pay full amount, they can pay during the online registration itsellf
Account Details:
Account Name: TRICON-TS
Account No:36157765931
BRANCH:Paradise Circle,HYD
IFSC : SBIN0060427
Registration link will be available in
www.uesits.in
Family : 2500
Employed single Graduates :1500
Students, Unemployed single graduates& children above 12 years :500
Children in between 5-12 years :300
Registrations started from Date :15th NOV 2019
Registrations Closing Date : 5th JAN 2020
Route Map
St. Mary's
Deshmukhi Village
Mount Opera
Hyd - Vijayawada Highway
LB Nagar Ring Road
Bata Singaram
Ramoji Film City
Please note there are no spot registrations

# DEPT.OF CAREER GUIDANCE, UESI-TS




Dear bro/sis in Christ, Greetings…
On 8th Oct 2019, DCG, UESI-TS hosted a "30 member Graduate-Get-Together, HELPING HANDS" in AMI Technologies, Hyderabad resulting an EIGHT POINT OUTCOME to cater to the needs of the students and young graduates' career.
Here is the EIGHT POINT OUTCOME of the program.

**1. Awareness based short videos - story telling by successful people.**
**2. Supporting students in Social and Financial Aspects apart from spiritual aspects like camps**
**3. Field trips for selected students**
**4. Entrepreneur WhatsApp group**
**5. Employment Exchange**
**6. Study Halls with Libraries**
**7. Giving specific tasks to experts in the Constituency**
**8. Setting Long Term/Short Term Goals**


In connection to the HELPING HANDS Program, we have conducted a State Level Program **CAREER BRIDGE** featuring Judiciary, Journalism and Entrepreneurship during 8-10 Nov'19 in UESI-TS STUDY CENTRE, Hyderabad. We could host 35 students.
Glory to God. We pray that our students may enter into these most wanted careers to testify kingdom culture. We request all the graduates to mentor students to pursue the best of their careers.

**Kindly pray for**

- The Dept as we work out the remaining points
- WHAT NEXT BROCHURE to be released for building Church relations.
- ENGLISH BRIDGE COURSE, **MYRTLE 2.0** possibly be conducted in April/Summer.

**Thank you.**
**Dept Of Career Guidance, UESI-TS**





# UESI TS, STATE
# STATE STUDENT CELL (SSC) VOICE

(Based on report submitted in 2nd EC meeting held on 24th Nov 2019)

Top 7problems / challenges faced by EU students and SSC suggestions &recommendations:


1. It is observed that the involvement of senior students in the ministry is reducing across the state. It shows that there is a emergence need of equipping senior students regarding preparing successors, owning the ministry etc.,
- Suggested that everycommittee member in UESI need to prepare their successors by equipping them in the needy areas as it is emergence improving area.
- It is suggested to have Senior Students Equipper Programmes at local/zonal/district level wherever it is necessary.
2. Students are weak in relation with God (Q.T & Personal Prayer & Bible Reading) due to improper time management and focusing more on EU programmes rather than Q.T & Personal Prayer
- Suggested to provide teaching on prayer, especially on personal prayer.
- Suggested to insist Bible reading to complete N.T at least once before LT Camp.
- Suggested to develop PBS teaching in MPC's or by conducting a special session on PBS.
3. Some of the EU students are facing personal addictions to the worldly desires.
- It is suggested to the Mentors / MPC leaders to have a deeper intimacy with their mentees so that they can open up their hearts.
- Graduate and student relationship have to be improved.
4. Programme Oriented attitude
- Suggested to prioritise the micro level programmes first like MPC, BBS& 2/2.
- Suggested to encourage students more on personal relation with God & with fellow members
5. Some of the EU students are not able to balance their studies and ministry
- It is suggested that every student should have accountability to one person who can guide him in studies & ministry.
- Suggested to share VV articles in local level Gatherings/BBS at least for 10min, so that every student will be aware of VV articles and prayer points. The VV articles are helpful to student career and ministry as well.
6. Reaching hostels / day scholars become difficult in most of the areas
- It is better to have regular prayer walks and regular pioneering efforts until God opens a door.
7. Most of the students are not practicing personal evangelism due to lack of burden for perishing souls / lack of time
- Conduct a retreat on approaching method, case studies, group discussions.

Humbly submitted by

**State Student Cell.**

PUZZLE

## డిసెంబర్ '19 పజిల్ - హగ్గయి (1-2 అధ్యాయములు)




**అడ్డం:**

3. దేవుని భయంకరమైన శాపమునకు సూచన ఏమిటి?
6. ప్రధానయాజకుని పేరేమిటి?
8. మహిమతో నింపబడేది ఏమిటి?
9. దేవుని ఉగ్రతకు మూడు సూచనలు ఏమిటి?

**నిలువు:**

1. హగ్గయి యాజకులయొద్ద దేనిగురించి విచారణ చేయాలి?
2. ఫలించని వృక్షఫలములు ఏమిటి?
4. ఆ కాలంలో ప్రజల అర్పణలు దేవుని దృష్టికి ఏ విధంగా కనబడుచున్నవి?
5. యెహోజాదా కుమారుని పేరేమిటి?
7. జెరుబ్బాబెలు తండ్రి పేరేమిటి?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్

## నవంబర్ '19 పజిల్ జవాబులు మరియు రెఫరెన్సులు

**అడ్డం:**

3. కూషీ (1:1)
4. గాజా (2:4)
5. యిర్మీయా
6. మత్స్యపు గుమ్మాలు (1:10)
7. కూషు (2:12)

**నిలువు**

1. యోషీయా (1:1)
2. బంగారము, వెండి (1:18)
6. మక్తేషు లోయ (1:11)
8. విశ్వాస ఘాతకులు (3:4)
9. మోయాబు అమ్మోను (2:9)

విజేతలు

1. యమ్.ప్రియా శశికిరణ్, యల్.బి నగర్, 2. గీత, యల్.బి నగర్
3. జి.మల్లేశ్వరరావు, గుంటూరు, 4. కె.నరేష్, కామారెడ్డి

Dear brothers &sisters, Thank you for your prayers and support for Pastors Family Conference. Praise God for his faithfulness in conducting the programme. Here are the details. Attendance:16 Pastors families, 5 Married single pastors, 15 Children, 2 Staff families, 4 Staff coordinators, 1 Graduate helper, 3 Graduates. Income: 65,812/- Expenditure: 64,712/- Surplus: 2100/-



# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

“తల్లియైన మరియను ఆ శివువును చూచి, సాగిలపడి ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి” (మత్తయి 2:11).

ప్రియమైన యు.ఇ.యస్.ఐ–టి.యస్ సభ్యులకు ప్రభుక్రీస్తు నామములో శుభములు.

అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు! ఆ దేవాది దేవుడు తన్ను తాను తగ్గించుకొని ఒక దాసునిగ, తప్పిపోయిన మన అందరిని రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన సందర్భముగా రాష్ట్రమంతా సువార్తను అందించే క్రమములో మీరందరు అలుపెరుగక ఉన్నదాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాను, ప్రార్థిస్తున్నాను.

ప్రభుక్రీస్తు జన్మించిన సమయములో ముగ్గురు జ్ఞానులు ఆయనను వెతుకుతూ వచ్చిన విధానము ఎంతో ఆశ్చర్యము కలిగిస్తుంది. “తూర్పు దేశమున వారు చూచిన నక్షత్రము ఆ శిశువు ఉండిన చోటికి మీదుగా వచ్చి నిలుచువరకు వారికి ముందుగా నడిచెను. వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి” (మత్తయి 2:9–10) సాగిలపడి ఆయనను పూజించినట్లుగా చూస్తాము. అంతేకాకుండా వారికున్న వాటిలో అత్యంత ముఖ్యమైన, ఖరీదయిన వాటిని ఆయనకు కానుకగా సమర్పించినట్లు చూస్తాము. గొప్ప రక్షణను ఉచితముగా మనకు అనుగ్రహించిన దేవుని మనము ఎలాగు పూజిస్తున్నాము. “వేలాది నదులంత విస్తార తైలము నీకిచ్చిన చాలునా! గర్భఫలమైన నా జ్యేష్ఠ పుత్రుని నీకిచ్చిన చాలునా!” అని చాలసార్లు పాడుతూవుంటాము. ఆయనకు నిజముగా ఏమి కానుక ఇస్తున్నాము అనేది ఒకసారి ఆలోచిద్దాము. మనకు ఇవ్వబడిన సమయాన్ని, తలాంతులను, ధనాన్ని ఆయన పరిచర్యకు కానుకగా ఇద్దాము.

స్తుతించండి:

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి.
2. ఇప్పటివరకు ఉన్న కొరతలో అంతా తీర్చబడిన, మిగులులోకి వెళ్ళిన దాన్ని బట్టి.
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు మొదలు పెట్టిన దాన్ని బట్టి.

ప్రార్థించండి:

1. ప్రతి నెల బడ్జెట్ రూ.7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని ఇ.యు, ఇ.జి.ఎఫ్‌లు స్పందించులాగున.
2. మన ప్రియమైన స్టాఫ్‌కి క్రిస్మస్ గిఫ్ట్ ఇవ్వడానికి అవసరమైన రూ.1,50,000 కొరకు.
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ స్థాయి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన రూ.62,00,000.

**ప్రశ్న:** “స్టడీ సెంటర్ పనులకు దశలవారీగా కాంట్రిబ్యూట్ చేయాలని ఇంతకు ముందు నిర్ణయము తీసుకున్నాము” అవి పంపడానికి సరైన సమయం ఏది?

**జవాబు:** దేవుని కృపను బట్టి బ్రిక్ వర్క్ మొదలు పెట్టి పనులు చక చక జరుగుతున్నాయి. ప్రార్థన పూర్వకముగా వాగ్దానం చేసిన మీ కానుకలను తప్పకుండ పంపించగలరు.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| November'19 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 529,202 | Field Staff Salaries | 409,832 |
| Staff Support | 219,500 | Office Staff Salaries | 75,478 |
| UESI | 151,700 | Camps & Conferences | 10,000 |
| | | Committee Meetings | 5,548 |
| | | Gratuity | 59,602 |
| | | Office Rent | 12,800 |
| | | Printing & Stationery | 8,220 |
| | | Repairs & Maintenance | 11,307 |
| | | Staff Training | 15,100 |
| | | UESI | 176,700 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 63,722 |
| | | Surplus | 33,093 |
| Total | 900,402 | Total | 900,402 |




# నా కోసమే...

మిన్ను నుంచి మన్ను మీదకు మనిషి కొరకు
మహా దేవుడు
మరణాన్ని జయించిన మృత్యుంజయుడు
దైవమానవునిగా అవతరించిన రోజది..!

శ్రీమంతుడవైన నీవు – శ్రమననుభవించి సర్వాన్ని విడిచి నీ ముఖంపై ఉమ్మివేయించుకొంది నా కొసమే

అల్ఫా ఓమేగావైన నీవు – అనంత లోకాన్ని విడిచి అపరాధియైన నా కొరకు రిక్తునిగా మారి ఈ భువిపై అడుగిడింది నా కోసమే

పావనుడవైన నీవు – పాపినైన నా కోసం పాపుల స్నేహితుడని అనిపించుకున్నది నా కోసమే

సృష్టికర్తవైన నీవు – సృష్టిలో ఒక సృష్టివై – తండ్రితో నన్ను సమాధానపరచడానికి దైవమానవునిగా జన్మించింది నా కోసమే

జీవాధిపతివైన నీవు – జీవం నాకు ఇచ్చుటకు మరణాన్ని ఎంచుకుంది నా కోసమే

పదివేలలో అతిసుందరుడవు, అతికాంక్షనీయుడవైన నీవు – నీ స్వరూపమును, సొగసును కోల్పోయింది నా కోసమే

మహిమాన్వితుడవైన నీవు – నీ మహిమను విడిచి, మనుష్యుల చేత విసర్జింపబడి మరణం పొందునట్లుగా నీ ప్రాణాన్ని ఫణంగా పెట్టింది నా కోసమే

తేజోమయుడవైన నీవు – శాశ్వతమైన రక్షణనిచ్చుటకు, నీ తేజస్సును విడిచింది, తనువు చాలించింది నా కోసమే

సర్వాధికారివైన నీవు – సమస్తమును విడిచి, నాకు రావలసిన శిక్షను నీపై వేసుకుని సిలువలో భూమికి, ఆకాశానికి మధ్య ఏమి లేనివానిగా వ్రేలాడింది నా కోసమే

అసమానుడవు, సమీపింపరాని తేజస్సులో ఉన్న నీవు – అంధకారమైన ఈ లోకంలోనికి వచ్చి, నన్ను ఒక జోత్యిలా ఉంచాలని నీ సింహాసనాన్ని విడిచింది నా కోసమే

న్యాయవంతుడవైన నీవు అపహసింపబడి అన్యాయపు తీర్పుపొంది, కొరడా దెబ్బలు సహించి, ముళ్ళకిరీటం ధరించి, కాళ్ళలో, చేతులలో మేకులను భరించింది నా కోసమే

మృత్యుంజయుడవైన నీవు – మరణించి నన్ను పరలోకానికి వారసునిగా చేయాలని తిరిగి లేచింది నా కోసమే

అయితే... నీ శిష్యునిగా నేను నశించిపోతున్న ఈ విద్యార్థి లోకానికి ప్రభువైన యేసుక్రీస్తు పాపుల రక్షకునిగా వచ్చాడనే క్రిస్మస్ సందేశాన్ని అలుపెరుగక అందిస్తాను.

– **సహో.రాజకుమార్.** స్టాఫ్ కో–ఆర్డినేటర్, దిల్‌సుఖ్‌నగర్.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.